అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 02 మే 2023



ఘనంగా మాధవరెడ్డి జయంతి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్‌కేంద్రంలో మాజీ మంత్రి దివంగత ఎలిమినేటి మాధవరెడ్డి 74వ జయంతిని సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మున్సిపల్ అధ్యక్షులు బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు బడుగు లక్ష్మయ్య, నల్ల పర్వతాలుయాదవ్, మారగోని అశోక్‌గౌడ్, ఎస్‌డీ.వహీద్, తడక కోటేశ్వర్, ఎడ్ల రాంరెడ్డి, చెరుకు అశోక్‌గౌడ్, తొర్పునూరి శ్రీను, ముత్యాల పాపిరెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో సోమవారం పట్టణకేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో 2009-12 డిగ్రీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అధ్యాపకులను సన్మానించారు.



కదం తొక్కిన ఎర్రదండు

- ఎరుపెక్కిన మిర్యాలగూడ
- భారీ ప్రదర్శన...
- మోడీని దించితేనే దేశానికి భవిష్యత్తు
- ఛాయ్‌వాలా దేశాన్ని అమ్మేస్తున్నాడు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మేడే ఉత్సవాల భాగంగా మిర్యాలగూడలో సోమవారం మేడే ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం పట్టణంలో భారీ ప్రదర్శన చేశారు. హనుమాన్ పేట ప్లై ఓవర్ బ్రిడ్జి నుండి రాజీ చౌక్ మీదుగా ఎంపీడీవో ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కోలాట బృందాలు, డప్పు వాయిద్యాలు నడుమ వేలాది మంది కార్మికులు కదంతొక్కారు. ఎర్రజెండాలు తోరణాలతో మిర్యాలగూడ ఎరుపెక్కింది. పడగా వాతావరణం లో మే డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ మోడీ అవలంబిస్తున్న విధానాల దేశానికి భవిష్యత్తు ప్రమాదకరంగా మారిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటర్లుకు దారా దత్తం చేస్తున్నాడని ఆరోపించారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నాడని ఆరోపించారు. భారత్ మాతా పేరుతో దేశాన్ని అమ్మేస్తున్నాడని ప్రజలు ఇప్పటికైనా మేలుకోవాలని పిలుపునిచ్చారు. చాయ్ వాళ్ళ దేశాన్ని అమ్మేస్తుంటే ప్రజలు మౌనంగా ఉంటారా అని ప్రశ్నించారు. మన్ కి బాత్‌తో 95 శాతం మంది ప్రజలకు మోసం చేసేందుకే ప్రయత్నిస్తున్నాడని చెప్పారు. దేవుళ్ళ పేరుతో ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని చెప్పారు. మోడీని గద్దెను దించి దేశ భవిష్యత్తును కాపాడాలని పిలుపునిచ్చారు. ఏదో పేరుతో ప్రజలను మోసగించేందుకు మోడీ చూస్తున్నాడని, మోడీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మే డే స్ఫూర్తితో ఉద్యమాలు చేపట్టాలన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి భావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి రెమిడల పరుశురాములు, శశిధర్‌రెడ్డి, పోలేబోయిన వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి ఆయూబ్, వినోద్ నాయక్, వేములపల్లి వైస్ ఎంపీపీ గోవర్ధన, వివిధ సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక పక్షపాతి

- కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలి అన్నదే కేసీఆర్ సంకల్పం
- విశ్వమానవ సౌధానికి కార్మికుల త్యాగలే పునాదులు
- కార్మికుల హక్కులను కాల రాస్తున్న మోడీ సర్కార్
- గుజరాత్‌లో కార్మిక సంఘాల నిషేధమే ఇందుకు నిదర్శనం
- కార్మికుల ఆత్మగౌరవ భవనాలకు త్వరలోనే శంకుస్థాపన మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల పక్షపాతి అని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. అసంఘటితరంగ కార్మికుల కోసం 2014 నుండి 2023 వరకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న విప్లవాత్మకమైన మార్పులే ఇందుకు నిదర్శనమన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని బానుపురి భవన కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకలలో ఆయన మాట్లాడారు.విశ్వమానవ సౌధానికి కార్మికుల త్యాగలే పునాదులని భూమ్యాకాశాలు ఏకమయ్యేంత వరకు మేడే ఉత్సవాలు జరుగుతాయన్నారు.కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలి అన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం అని ఆయన చెప్పారు. అసంఘటిత రంగంలో ప్రమాదవశాత్తు మరణాలు సంభవిస్తే ఆ కుటుంబాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలబడ్డారని ఆయన అన్నారు.2014 నుండి 2023 వరకు ఈ తరహాలో మరణించిన 4001 బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి ఆరు లక్షల చొప్పున 223 కోట్ల చెల్లింపులే ఇందుకు నిదర్శనమన్నారు.అదే విదంగా అంగ వైకల్యం సంభవించిన కుటుంబాలకు సైతం ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలబడ్డారని ఆయన తెలిపారు. ఈ తరహాలో ప్రమాదానికి గురైన 504 మందికి ఒక్కోక్కరికి ఐదు లక్షల చొప్పున 8.9 కోట్లు చెల్లించినట్లు ఆయన వెల్లడించారు. మొదటి నుండి మహిళా పక్షపాతిగా పేరు బడిన ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక రంగంలోనూ మహిళలకు బాసటగా నిలుచున్నారన్నారు.మహిళా కార్మికుల పిల్లల పెండ్లిళ్లకు 30,000 రూపాయలు కానుకగా అందిస్తున్న ప్రభుత్వం ఇప్పటి వరకు 46,638 మందికి 130 కోట్లు వెచ్చించిందని ఆయన తెలిపారు. అంతటితో ఆగని ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళ కార్మికులకు ప్రసూతి ఖర్చుల కింద ఒక్కొక్క మహిళా కార్మికురాలికి 30 వేల రూపాయలు ఇస్తున్నారన్నారు.ఇప్పటి వరకు 101983 మంది మహిళా కార్మికులకు ప్రసూతి ఖర్చుల కింద ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాక పెట్టిన ఖర్చు 283 కోట్లని ఆయన వెల్లడించారు.కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులను ఆదుకున్నారని ఆయన కొనియాడారు. కోవిడ్-19 సమయంలో కార్మికుల కోసమే ప్రత్యేకించి పెట్టిన ఖర్చు 1005 కోట్లని ఆయన గుర్తు చేశారు. కార్మికుల ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని ఆయన కొనియాడారు. సూర్యపేటలో కార్మికుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన అని ఆయన ప్రకటించారు.కార్మికుల కోసం కొత్త రాష్ట్రంలో ఇటువంటి విప్లవాత్మక మైన మార్పులను తీసుకుని కార్మికులు,కార్మికుల కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలబడితే మోడీ సర్కార్ నిర్ణయాలు కార్మిక రంగానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. గుజరాత్ లో కార్మిక సంఘాల నిషేధమే ఇందుకు నిదర్శనమన్నారు.కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న బిజెపి ఆధ్వర్యంలోనీ కేంద్రప్రభుత్వం పై తిరుగుబాటుకు సన్నద్ధం కావాలని కార్మికులకు మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ,జిల్లా గ్రంధాలయా చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జెడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ నెమ్మాది బిక్షం , జడ్పిటిసి జిడిబిక్షం, పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, కౌన్సిలర్లు ,నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మేడే అమరవీరుల పోరాట స్ఫూర్తితో
మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చౌటుప్పల్



మేడే అమరవీరుల పోరాట స్ఫూర్తితో మోడి ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. సోమవారం చౌటుప్పల్ మండలం, మున్సిపాలిటీలో 137వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణకేంద్రంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామగ్రామాన, వాడవాడలా సీపీఐ(ఎం), సీఐటీయు కార్మిక జెండాలను ఎగురవేశారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక సీఐటీయు కార్యాలయంలో నిర్వహించిన సభలో సీతారాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల పని గంటలు సాధించడం కోసం 137 సంవత్సరాల క్రితం ప్రాణాలు త్యాగం చేశారని, ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో మేడే పండుగను నిర్వహిస్తున్నారని తెలిపారు. మనదేశంలో 8 గంటల పని విధానానికి తూట్లు పొడుస్తూ 12 గంటలు కార్మికులు శ్రమ చేసే విధంగా కార్మిక చట్టాలను మోడి ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ దేశ సంపద దోచిపెడుతుందన్నారు. ప్రతి సంవత్సరం కార్పొరేట్లకు సంబంధించిన లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేస్తుందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ పేదలపై భారాలు మోపుతున్న బీజేపీ ప్రభుత్వంపై ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి ఇప్పటి వరకు ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్లను మోడి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్లు రద్దు అయ్యే వరకు రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, మండల, మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహా, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు ఆదిమూలం నందీశ్వర్, గోపగోని లక్ష్మణ్, దండ అరుణ్‌కుమార్, బత్తుల దాసు, గడ్డం వెంకటేశ్, గోశిక స్వామి, చీరిక సంజీవరెడ్డి, బత్తుల లక్ష్మయ్య విప్లవ్‌కుమార్, గోశిక కరుణాకర్, ఉప్పాగుల రమేశ్, శ్రీను, చెన్నబోయిన వెంకటేశ్, ఆకుల ధర్మయ్య, చీరిక అలివేలు, దేప రాజు, దాడి సురేందర్‌రెడ్డి, జొన్నకంటి దేవయ్య కలకుంట్ల శివ, గుణమోని రాములు, బోయ యాదయ్య, నెల్లికంటి నర్సింహా, మీసాల రవి, పాపయ్య పాల్గొన్నారు.



మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలి

- సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయం ముందు ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి నల్లాల బావి సెంటర్ వాణిజ్య భవన్, శంకర విలాస్ సెంటర్ మార్కెట్ రోడ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా గాంధీ పార్క్ వరకు ప్రజా ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం గాంధీ పార్క్ లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన మేడే సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మల్లు లక్ష్మి మాట్లాడుతూ శ్రమ దోపిడికి వ్యతిరేకంగా వేలాదిమంది కార్మికులు ఐక్యంగా ఎనిమిది గంటల పని దినం కోసం పోరాటాలు నిర్వహించారని తెలిపారు.చికాగో నగరంలో జరిగిన కార్మికుల పోరాట స్ఫూర్తితో అనేక దేశాల్లో కార్మిక వర్గ పోరాటాలు ఉధృతంగా జరిగాయని తెలిపారు. శ్రామిక జనావళి విముక్తి మార్గానికి ఎర్రజెండానే మార్గదర్శక మని ఆమె అన్నారు కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతున్న జెండా ఎర్రజెండా తప్ప మరోటి లేదన్నారు. నాటి మేడే పోరాట స్ఫూర్తితో నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాల పైన సంఘటితంగా ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి నిర్వహిస్తుందన్నారు. కార్పొరేట్ల మేలు కోసం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా పెట్టుబడిదారులకు కట్టబెడుతుందని విమర్శించారు. కార్మిక లేబర్ కోడులు తీసుకొచ్చి కార్మికులకు హక్కులు లేకుండా సమ్మెలు చేయకుండా కార్మికులను నిర్బంధాలకు గురిచేస్తుందన్నారు. దేశంలో పాలకులు ప్రజా సమస్యలు పట్టించుకో కుండా కుల మతాల పేరుతో విభజన చిచ్చు పెడుతోందన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ కార్మికులకు యూనియన్ లేకుండా చేయడం దుర్మార్గమన్నారు. ఎంతోమంది కార్మికులు తమ రక్తాన్ని ధారపోసి పోరాడి సాధించుకున్న చట్టాల అమలు కోసం మరిన్ని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఏలుగూరి గోవిందు, దండా వెంకటరెడ్డి ,మేకనబోయిన శేఖర్ ,చినపంగి నరసయ్య, మేకనబోయిన సైదమ్మ ,కొప్పుల రజిత, వీరబోయిన రవి, ధనియాకుల శ్రీకాంత్, పట్టణ మండల కార్యదర్శి ఆవిరి అప్పయ్య, బత్తుల వెంకన్న, రణపంగ కృష్ణ,బచ్చలకూరి రామ్ చరణ్, పార్టీ నాయకులు సాయికుమార్, మామిడి సుందరయ్య, శశిరేఖ, భాగ్యమ్మ ,ఉయ్యాల నగేష్, కంచు గట్ల శ్రీనివాస్ ,బోల్ల నాగేందర్ రెడ్డి ,యాదగిరి, నారాయణ వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, వినోద్ ,బచ్చలకూరి రాంబాబు, ప్రవీణ్, సోమన్న, చిత్రం భద్రమ్మ, పిట్టల రాణి తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు కర్షకులకు అండ ఎర్రజెండా

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి

సీపీఐ(ఎం)లో చేరిన పలు పార్టీల నాయకులు



వేములపల్లి : కార్మికులకు కర్షకులకు అండ ఎర్రజెండా అని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆమనగల్, లక్ష్మీదేవి గూడెం, ముల్కపట్నం, రావులపెంట, వేములపల్లి గ్రామాల్లోప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఎల్లప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని అందుకే కార్మికులు ఎర్రజెండా పక్షాన నిలుస్తున్నారన్నారు. 137 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగోలో కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారన్నారు. రక్తం చిందించి కార్మిక హక్కులు సాధించుకున్న దీక్షా దినంగా ప్రతి సంవత్సరం ఘనంగా మేడేను జరుపుకుంటారన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు.

సీపీఐ(ఎం)లో చేరికలు

మండలం కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంపులో పలు పార్టీలకు చెందిన సుమారు 50 మంది జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సీపీఐ(ఎం)లో చేరారు. తోట జానకిరాములు, మల్లికంటి నరేష్,నాంపల్లి యాదగిరి మల్లేష్ ,శ్రీకాంత్ ,మాధవరెడ్డి కోల రవి ,లతీఫ్, తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వారికి మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్, నాయకులు ప్రణీత్‌రెడ్డి, పుట్టల సైదులు, ఏసు, కోడిరెక్క వెంకన్న, బొంగరాల వెంకటయ్య, పతాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు లేకపోవడంతో వల్లకాడిలా మారుతున్న భూములు



- నీరు లేక పత్తి పై ఆధారపడి వ్యవసాయం
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేంతవరకు ఉద్యమాలను కొనసాగిస్తాం

నవతెలంగాణ-మునుగోడు

బంగారం లాంటి భూములు ఉన్న ఈ ప్రాంతానికి సాగునీరు లేకపోవడంతో వల్లకాడుల ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉన్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికటి సత్యం అన్నారు. నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో గత నెల 20వ తేదీన మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలంలో ప్రారంభమైన పాదయాత్ర సోమవారం మునుగోడు మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ, సీపీఐ(ఎం) తో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు పాదయాత్ర సభ్యులకు ఘన స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతమంతా ఫ్లోరైడ్ పీడత ప్రాంతం కావడంతో సాగు తాగునీరు లేక వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులు భూములను సాగు చేసుకునేందుకు రైతులు 7 వందల అడుగుల లోతు బోర్లు వేసిన చుక్క నీరు రాని పరిస్థితి దాపరించిందని అన్నారు. ఈ ప్రాంతంలోని ఫ్లోరైడ్ , సాగు తాగునీరు సమస్య పరిష్కారం కోసం దశాబ్దాల కాలం నుండి నల్లగొండ జిల్లాలో ఉభయ కమ్యూనిస్టులు అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ సాగు పై ఆధారపడి జీవిస్తున్న చిన్న సన్నకారు రైతులు పట్టణాలకు వలస కూలీలుగా అడ్డమీది కూలి పనులపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో సాగు నీరు లేకపోవడంతో ఉపాధి అవకాశాలు లేక ప్రతి రైతు పత్తి పై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నది జలాల సమస్య పరిష్కారం చేయకుండా కృష్ణా నదిలో తెలంగాణ వాటా ఎంత అనేది స్పష్టం చేయకపోవడంతో అనేక ప్రాజెక్టులు పర్యావరణ, అటవీ అనుమతుల చట్టం పేరుతో ప్రాజెక్టులన్ని పూర్తిగా నిలిచిపోయాయని మండిపడ్డారు. కృష్ణా నదిలో ఎక్కడైతే నీరు తీసుకోవాలని ఆ ఎట్టం దగ్గర కనీసం రిజర్వాయర్ కానీ టెండర్ గాని ప్రభుత్వం పిలవకపోవడం దారుణమన్నారు. అ పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా జాతీయ హోదా కావాలన్నా ఉభయ కమ్యూనిస్టులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కేంద్రానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా రైతుల రుణమాఫీ , నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షలు , దళిత బంధు , గొల్ల కురుమలకు గొర్ల ను లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ నది జలాల సమస్య , నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధి , ఈ ప్రాంత ప్రాజెక్టుల మీద ఉభయ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటానికి శ్రీకారం చుట్టుతామని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా కమ్యూనిస్టుల పోరాటాల ఖిల్లా అని తెలంగాణ సాయిధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న ధర్మ బిక్షం ,మల్లు స్వరాజ్యం , భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి , ఆరుట్ల కమలాదేవి , నర్రా రాఘవరెడ్డి సాయిధ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న ఉభయ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ప్రాజెక్టుల సాధన కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు మే 4న చండూరులో నిర్వహించే పాదయాత్ర ముగింపు సభకు జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది హాజరై విజయవంతం చేయాలని కోరారు .

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేంతవరకు ఉద్యమాలు కొనసాగిస్తాం
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నల్గొండ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేంతవరకు ఉభయ కమ్యూనిస్టులు ఆధ్వర్యంలో ఉద్యమాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం సిపిఐ చేపడుతున్న పాదయాత్ర మునుగోడుకు చేరుకున్న సందర్భంగా సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలో భాగంగా డిండి ప్రాజెక్టుకు ఎద్దుల రిజర్వాయర్ ద్వారా దిండి తుంది బిందు వరకు గ్రావిట్, పైప్ లైన్ ద్వారా గాని నీరు తీసుకొచ్చి డిండి ప్రాజెక్టుపైన బ్యారేజీ నిర్మించి బ్యారేజ్ ద్వారా ఐదు రిజర్వాయర్లు సింగరాజుపల్లి , గొట్టుముక్కుల , చింతపల్లి , కిష్టరామ్ పెల్లి చెర్లగూడెం రిజర్వాయర్లకు నీళ్లు ఇవ్వాలన్నారు. మునుగోడు దేవరకొండ ప్రాంతాలలో సుమారు మూడు లక్షల 42 వేల ఎకరాలకు నీరు అందించేందుకు డిపిఆర్ త్వరగా ఆమోదం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఇటీవల ఏర్పడిన కృష్ణ బోర్డు అనుమతి సాధించి ఈ ప్రాజెక్టులను పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజయ్యచారి, కే.శ్రీనివాస్, బచ్చనగోని గాలయ్య, బొలుగూరి నరసింహ, జి.రామచంద్రన్, టి.వెంకటేశ్వర్లు, చాపల శ్రీను, ఈదులకంటి కైలాస్, గోస్కొండ లింగయ్య, బిలాలు, బండమీది యాదయ్య, మందుల పాండు, లింగస్వామి, వెంకన్న, సత్తమ్మ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్టు లెక్చరర్ల రెగ్యులరైజేషన్ చట్టవ్యతిరేకం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రభుత్వ పాఠశాలల్లో నియామకయిన స్కూల్ అసిస్టెంట్ టీచర్‌లకు ప్రమోషన్ ద్వారా 40శాతం చెందవలసిన జూనియర్ లెక్చరర్ పోస్టులను, 50శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నింపాల్సిన లెక్చరర్ల పోస్టులను దొడ్డి దారిన ఒప్పంద ఉద్యోగులుగా విధులల్లో చేరిన కాంట్రాక్టు లెక్చరర్‌లకు కట్టబెట్టేందుకు తీసుకువచ్చిన రెగ్యులరేషన్ ఉత్తర్వులు చట్టవ్యతిరేకమని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు దూదిగామ స్వామి, ప్రధాన కార్యదర్శి ఐతగొని సైదులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల హక్కులను కాలరాయడమే కాకుండా గెజిటెడ్ పోస్టు ఐన జూనియర్ లెక్చరర్ పోస్టులు 20,30 సంవత్సరాలుగా పాఠశాలలో సర్వీస్ చేస్తున్న స్కూల్ అసిస్టెంట్‌లని కాదని దొడ్డిదారిన ఎలాంటి అర్హత పరీక్ష అనేది లేకుండా కేవలం కాంట్రాక్టు పద్ధతిన నియామకం కాబడిన వారికి ఎలా కట్టబెడతారని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

2

మంగళవారం 01 మే 2023

రేపు సదరం షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సదరం సర్టిఫికెట్ పొందాలనుకునే దివ్యాంగుల కోసం ఈనెల 3 వ తేదీ ఉదయం 11 గంటల నుండి క్యాంప్ షెడ్యూల్ విడుదల చేయబడుతుందని డిఆర్డిఓ పిడి. కాళిందిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమీప మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకొని స్లాట్ పొందాలని, అందులో సూచించిన తేదీన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం కార్యాలయంలో హాజరు కావాలని పేర్కొన్నారు. శారీరక అంగవైకల్యం కలవారు ఈనెల 4, 9, 11,16, 18, 23, 25, 30 తేదీలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్న ఒంటిగంట వరకు జిల్లా కేంద్రంలోని సదరం కార్యాలయంలో హాజరు కావాలని తెలిపారు. కంటి సమస్యలు కలవారు ఈ నెల 10వ తేదీన, వినికిడి సమస్య కలవారు 17వ తేదీన సదరం కార్యాలయంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

మేడే స్ఫూర్తితో ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ

మేడే స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కోసం, కార్మిక చట్టాలను, హక్కులను రక్షించడానికి, కార్మిక కర్షక పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఎర్రజెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 18 గంటలు 16 గంటలు కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకునే వాళ్ళని ఈ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా 8 గంటల పనిదినం కోసం పోరాడి సాధించారన్నారు. ఆ సమయంలో కార్మికులపై పోలీసు కాల్పుల్లో మరణించిన కార్మికుని రక్తంలో తడిసిన బట్టలే ఎర్రజెండాగా ఎగురవేశారు. 1890 నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా మేడే నిర్వహించుకుంటున్నారని తెలిపారు. 1823లో మద్రాసు పట్టణంలో కార్మిక నాయకుడు సింగర్ వేలు మొట్టమొదటిసారిగా మేడేను నిర్వహించారని 1823 నుంచి నేటి వరకు 100 సంవత్సరాలు పూర్తయిందని, ఆ అమరవీరులు పోరాడి సాధించిన ఎనిమిది గంటల పనిదినం నేడు భారతదేశంలో ప్రమాదానికి గురి అవుతుందని తెలిపారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందని, అవి సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పోరాడే హక్కు భేరసారాలు, పోరాడే హక్కు అనేక సంక్షేమ పథకాలు అన్ని రద్దు చేస్తూ కార్పొరేట్లకు, ధనవంతులకు అనుకూలంగా చట్టాలు తెచ్చిందని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమరశీలమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పాలకులు కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని, ఐకేపీ, వీవో ఏలు చేస్తున్న న్యాయమైన సమ్మెను సమస్యలు పరిష్కరించి నియమింప చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తిరిగి అధికారం రాకుండా చూడడమే నేడు కార్మిక వర్గం ముందున్న పెద్ద సవాల్ అని, బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం అంతా బీజేపీని ఓడించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, నాది ఐలయ్య, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సిహెచ్ లక్ష్మీనారాయణ, పీ నర్సిరెడ్డి, ఎండి సలీం, ధన్యంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, భూతం అరుణ తదితరులు పాల్గొన్నారు.

14వ వార్డులో..

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా నల్లగొండ పట్టణంలోని డాక్టర్స్ కాలనీ నటరాజ్ టాకీస్ రోడ్డు 43 వ వార్డులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కుంభం కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలోసుధాకర్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను సవరించి కార్పొరేట్ వ్యవస్థలకు లాభం చేకూర్చేందుకు బీజేపీ ప్రయత్నించడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ, లక్ష్మమ్మ నరసమ్మ, ప్రసన్న, శివమ్మ, సుగుణమ్మ, నీలమ్మ, ఎస్ విష్ణుమూర్తి, పి కార్తీక్, ఎం రామచంద్రం, భాస్కర్, మేకల రవీందర్ రెడ్డి, కే .ముత్తయ్య, కల్లెట్ల వెంకన్న, జి.నరసింహ, యనమల నారాయణ, బట్ట సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యాలయంలో...

జిల్లా కార్యాలయంలో మే డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, పాల్గొన్న ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు సిహెచ్.రామలింగయ్య, జి. నరసింహ్మా, ఎస్. వెంకన్న, పీ.సైదులు, పీ.నరసింహ, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో..

సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా పట్టణ కార్యాలయంపై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ, దండంపల్లి సరోజ, ఉట్కూరు మధుసూదన్‌రెడ్డి, భూతం అరుణకుమారి, గంజి నాగరాజు, మారగొని నగేష్, నవతెలంగాణ సిబ్బంది, మట్టయ్య, వరుణ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ కార్యాలయంలో..

137వ మేడే ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని నవతెలంగాణ రీజియన్ కార్యాలయంలో మేనేజర్ పుప్పాల మట్టయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డెస్క్ ఇన్‌చార్జి మేకల వరుణమ్మ సిబ్బంది పుష్పలత, గిరిబాబు, వీరబోయిన పంచలింగం, మారగొని నగేష్, బత్తుల ఉపేంద్ర, జర్నలిస్టులు జాజాల కృష్ణ, సంజీవ, రాంప్రసాద్, పాల్గొన్నారు.

శ్రీనగర్ కాలనీలో...

మేడే సందర్భంగా నల్లగొండ పట్టణంలోని శ్రీనగర్ కాలనిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారిఐలయ్య ఎర్ర జెండా వేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి బోడ ఇస్తారి, నాయకులు కన్నెకంటి సత్యం, కన్నెకంటి దుర్గ ప్రసాద్, నారి సుజీత్ కుమార్,ఆప్పయ్య,చిర్రబోయన మహేశ్, కె సౌమ్యకె ప్రసన్న లక్ష్మీ, బి జానకి,మునగాల రిత్విక్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండల కేంద్రంలో అమరవీరుల స్మారక భవన్ వద్ద మేడే ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మేడే ఉత్సవాలకు ముఖ్యఅతిధిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రోండి శ్రీను, పుల్లెంల శ్రీకర్, మల్లారెడ్డి, అశోక్ రెడ్డి, రవి ,సర్పంచ్ ఎర్ర కన్నయ్య, రాజు, వెంకన్న ,విద్యాసాగర్ రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు రక్షించుకుందాం

కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటలకు సిద్ధం

పట్టణంలో పలుచోట్ల అరుణ పతాకాల ఆవిష్కరణలు

మేడే ర్యాలీలో కార్మిక నాయకుల పిలుపు

నవతెలంగాణ-నల్లగొండ

చికాగో నగరంలో యాజమాన్యాల తూటాలకు బలైన అమరుల త్యాగాలను రక్షించుకోవడానికి కార్మిక, కర్షకులంత ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు



నల్లగొండ

తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్ నుండి కార్మిక బైక్ ర్యాలీ బోయవాడ, రామగిరి, శివాజీ నగర్, హైదరాబాదు రోడ్డు, పెద్దగడియారం, మైసయ్య విగ్రహం, ప్రకాశం బజార్, మిర్యాలగూడ రోడ్ మీదుగా కలెక్టరేట్ వరకు జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ పనిగంటల కోసం ఆనాడు కార్మిక వర్గం చేస్తున్న పోరాటాలపై యాజమాన్యాలు చేసిన కాల్పుల్లో మరణించిన రక్తంలో నుండి పుట్టింది ఎర్రజెండా అని, నాటి పోరాట స్ఫూర్తిని తీసుకొని నేడి కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక చట్టాల మార్పులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.



నల్లగొండ

సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు సయ్యద్ హాశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ బైక్ ర్యాలీలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సాగర్ల యాదయ్య, జక్కుల రవికుమార్, సలివొజు సైదాచారి, నకెరికంటి సుందరయ్య, ఆవురేష్ మారయ్య చల్లా యాదయ్య దొండ శ్రీశైలం పెరిక కృష్ణ, సాగర్ల మల్లయ్య



నల్లగొండ

బచ్చలకూరి గురువయ్య, మునుగ వెంకన్న, నాగమణి, చంద్రమ్మ, పెరిక అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోపలుచోట్ల అరుణ పతాకాల ఆవిష్కరణలు

వ్యవసాయ మార్కెట్ యార్డులో..

ఎస్ఎల్‌బీసీ వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాను హమాలీ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ఆవిష్కరించారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న హమాలీలను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు బుర్ర లింగస్వామి, దొండ శ్రీశైలం, కొత్త మాధవ్, లక్ష్మమ్మ బచ్చగొని మల్లేష్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు .

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో...

మేడే సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ జెండాను ఆ యూనియన్ పట్టణ అధ్యక్షులు ఎండీ. సలీంలి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి జక్కుల రవికుమార్, పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, గుండుమల్ల శ్రీనివాస్, పెరిక అంజమ్మ, పందుల లింగయ్య, సావిత్రమ్మ, జీడిమెట్ల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో...

భారత ఆహార సంస్థ గొల్లగూడా గోదాం దగ్గర సీఐటీయూ జెండాను రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ఆవిష్కరించారు. 50సంవత్సరాలు నిండిన హమాలిలకు 6వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్, బేవరేజస్ హమాలి,స్టోర్ హమాలి, రైస్ మిల్ హమాలీలు, పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీలు ఆర్టీసీ ఎస్ డబ్ల్యు.ఎఫ్, తాపీ,సెంట్రింగ్,ప్లంబర్, కార్పెంటర్ లు టైల్స్, పెయింటర్స్, లిఫ్ట్ వర్కర్స్, ఆటో,మినీ ట్రాన్స్పోర్ట్, మెషిన్ భగీరథ,టెంపర్ వరి డ్రైవర్ లు వివిధ ట్రాన్స్పోర్ట్ హమాలి లు,పవర్ లూమ్ వర్కర్స్,రిక్షా కార్మికులు, సామిల్ వర్కర్స్, జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో వివిధ రంగాల కార్మికులు అద్దంకి నర్సింహ, సలివొజు సైదాచారి, బోడ ఇస్తారి, జక్కుల రవికుమార్, పల్లె నగేష్, కావేరి నర్సింహ, కత్తుల యాదయ్య, వేముల వెంకన్న, సాయి, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల జెండావిష్కరణలు

పేదలకు అండదండగా ఎర్రజెండా ఎల్లప్పుడూ ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశమ్ అన్నారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా నల్లగొండ పట్టణంలో పానగల్లు, పెద్ద బండ, కతాల గూడెం, చైతన్య నగర్, చర్లపల్లి, శ్రీరామ్ నగర్, బీటిఎస్, ఆర్టీసీ కాలనీ, శివాజీ నగర్, తదితర 18 చోట్ల సీపీఐ(ఎం) జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య, పట్టణ కార్యదర్శి ఎండి. సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, ఉట్కూరి నారాయణరెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, పాక లింగయ్య, గాదె నరసింహ, మైల యాదయ్య భూతం అరుణ కుమారి, మధుసూదన్ రెడ్డి, మారగోని నగేష్ గంజి నాగరాజు బొడ ఇస్తారి, రుద్రాక్ష శేఖర్ గుండాల నరేష్ ఆకిటి లింగమ్మ పనస చంద్రయ్య దండంపల్లి దశరథ బోయపల్లి చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ రూరల్ : కనగల్లు మండలంలో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడగు ప్రభావతి మండలంలోని పలు గ్రామాలలో మేడే జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై మేడే స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు కానుగు లింగస్వామి, కందుల సైదులు, నెలకొండ రాశి, లింగయ్య, అక్రమ్, సుల్తానా,



శేఖర్ రెడ్డి, యాదయ్య, మల్లికార్జున, కృష్ణయ్య, వెంకన్న లక్ష్మీనారాయణ, ఎద్దులు కాసింగౌడ్, నరసింహ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : కార్మికులకు కనీస హక్కులు ఉండాలని వీరోచితంగా పోరాడి హక్కులు సాధించుకున్న రోజే మేడే అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. చిట్యాల మండలం చిన్న కాపర్తిలో మేడే సందర్భంగా హమాలి యూనియన్ అధ్యక్షులు సైదులు జండావిష్కరణ చేశారు. ఈ మేడే కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రూరల్ మండల కార్యదర్శి అరూరి శీను, మండల నాయకులు రుద్రారపు పెద్దులు, గ్రామ శాఖ కార్యదర్శి కోనేటి రాములు, లోడె విష్ణుమూర్తి, ఆవుల మల్లయ్య, మామిడి హన్మంతు, హనుమయ్య మణెమ్మ, సరిత తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వెలిమినేడు, ఉరుమడ్ల, వనిపాకల, పిట్టంపల్లి తదితర గ్రామాలలో మేడేను ఘనంగా నిర్వహించారు. చిన్న కాపర్తి గ్రామంలో ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పని చేసే ముప్పై మంది హమాలిలు సిఐటీయులో చేరారు.

చిట్యాలటౌన్ : పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు జిట్ట నగేష్, నారబోయిన శ్రీనివాసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చిట్యాలలో సోమవారం నిర్వహించిన మేడే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మేడే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలో బారీ ప్రదర్శన నిర్వహించారు. జండాలను పార్టీ నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పామనుగుల్ల అచ్చాలు, అరూరి శీను,జిట్ట సీపీఐ(ఎం) సరోజ ఆవిష్కరించగా, సీఐటీయూ జండాలను జిల్లా ఉపాధ్యక్షులు



నారబోయిన శ్రీనివాస్‌లు, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఏనుగు వెంకట్ రెడ్డి, రైస్ మిల్లు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఏళ్ళ మారయ్య, వీఓఏ యూనియన్ అధ్యక్షురాలు ఎదుళ్ల లక్ష్మి, లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు యం డి అజిత్, హమాలి యూనియన్ అధ్యక్షులు దూడల యాదయ్య ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బండెల యాదగిరి, ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు మేడి దుర్గయ్య లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఐతరాజు నర్సింహ, మెట్టు పరమేష్, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, రుద్రారపు పెద్దులు, కడగంచి నర్సింహ, పాల లక్ష్మయ్య, రమేష్, మేడి సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



చండూర్ : చండూరులో మేడే సందర్భంగా సోమవారం సీపీఐ(ఎం) జెండాను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం హమాలీ వర్కర్స్ యూనియన్ జెండాను చిన్న వెంకన్న, వివో ఎలా సంఘం జెండాను యాదగిరి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జెండాను సైదులు వేరువేరుగా ఆవిష్కరించారు. సీఐటీయూ కార్మిక సంఘాల జెండాలను మే డే సందర్భంగా చండూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్, గౌసియాబేగం, చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, హమాలీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు చిన్న వెంకన్న, లింగస్వామి, నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శిసైదులు, ఉపాధ్యక్షులు లింగస్వామి, వీవో ఎలా మండల అధ్యక్షులు పడసబోయిన యాదగిరి, కార్యదర్శి అహల్య,తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : చికాగో కార్మికులు స్ఫూర్తిని ముందుకు తీసుకుపోతామని అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు కార్మికులకు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా కేతపల్లి మండలంలో వివిధ గ్రామాలలో సోమవారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.. కేతపల్లి మండల కేంద్రంలో జరిగిన మేడే ఉత్సవాలలో పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి లుర్దు మారయ్య సీనియర్ నాయకులు బొల్ల నర్సింహారెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ కుమార్, పార్టీ మండల కమిటీ సభ్యులు చెవిగొని నాగయ్య, కర్రె బాలయ్య, జి శ్రీనివాసులు, భాగ్యమ్మ గుండాల లచ్చమ్మ, శ్రీపతి వెంకన్న, చెరుకు సత్తయ్య, దుర్గం నాగరాజు, చౌడయ్య, పల్లయ్య, ఆశీర్వదమ్మ, లింగయ్య, సత్తిరెడ్డి, నాగయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మేడే

కేతెపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే జెండా ను ఎగుర వేశారు. కొత్తపేట గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ సైదులు మాజీ ఎంపీటీసీ సభ్యురాలు దాసరి సునీత, నాయకులు పూర యాదగిరి, సత్యనారాయణ, ఎస్‌కె.యూసుఫ్, జడ లింగయ్య, దాసరి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : మేడే స్ఫూర్తితో మతోన్మాదాన్ని తిప్పికొడదాం దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. సోమవారం నల్లగొండ మండలంలోని జీ.చెన్నారం, దోమలపల్లి, కాంచనపల్లి, అప్పాజీపేట, పెద్ద సూరారం, జీకే అన్నారం, చందనపల్లి, గ్రామాలలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించి జెండాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నలపరాజు సైదులు, జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కమిటీ సభ్యులు సత్యనారాయణ, కొండ వెంకన్న, ఉప్పల గోపాలు, ముసుకు బిక్షం, బొల్లు రవీందర్, బొల్లోజు భారతమ్మ , కట్టా అంజయ్య, వాణి లక్ష్మమ్మ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

గడియారం సెంటర్‌లో..

నల్లగొండ పట్టణం గడియారం సెంటర్లో సోమవారం



నిర్వహించిన మేడే వేడుకలలో సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడారు. కార్మికులు సంఘటితమై ఒక్కతాటి మీదికి వచ్చినప్పుడు కార్మిక సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.

చింతపల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చేల్లం పాండురంగారావు అన్నారు. సోమవారం చింతపల్లి మండలం గోడకండ్ల వీటి నగర్‌లో హమాలీయులైన ఆధ్వర్యంలో ఏఐటీయూసీ పతాకాన్ని ఎగరవేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు నరసింహ, ఆనంద్, అంజయ్య , యాదయ్య, దుర్గయ్య, శంకర్, అబ్బాయా తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : దామరచర్ల మండలం లో కార్మిక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కార్యాలయంలో మండల కార్యదర్శి వినోద్ జెండాను ఎగురవేశారు. చైతన్య భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూడా మె డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపా నాయక్, దయనంద్, బాబా, సుదర్శన్, సైదులు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు. సీపీఐ, ఏఐటీసీల ఆధ్వర్యంలో కూడా మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి లింగా నాయక్, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ కార్యాలయం మరియు బస్టాండ్ వద్ద భవననిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఎఐటియుసి జెండాను కార్మిక నాయకులు వల్లపు నాగార్జున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదం కార్మికుల హక్కుల కోసం ఆనాడు చికాగోనగరంలో ప్రారంభమైన పోరాటం నేడు ఎర్ర జెండాగా మారి మనకు కార్మిక చట్టాలను తెచ్చి పెట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో పల్లవుల వెంకటరమణ,ఇస్మాయిల్, మంగత నాయక్,బాణావత్ హరిచంద్ర నాయక్ ,ప్రతాప్, శివ ,భాస్కర్ రామకృష్ణ, ఇబ్రహీం, రాములు, శ్రీను ఇట్లుభవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ రూరల్

తిరుమలగిరి సాగర్ : కార్మికులకు రక్షణగా ఉన్న 29 చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే నాలుగు లేబర్ కోడ్ తీసుకురావడం సరైనది కాదని, వాటిని రద్దు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కున్‌రెడ్డి నాగిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం), సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక పాలనపై ప్రజలు చైతన్యవంతులై పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం జెండాను సీపీఐ(ఎం) సీనియర్



కేతపల్లి

నాయకులు వేములకొండ పుల్లయ్య ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోర్ర శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు సముద్రాల కృష్ణయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి ఎస్‌కే. చాంద్ పాషా, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు జటావత్ రవినాయక్, ఆంగోత్ రెడ్యానాయక్, రమావత్ స్వామి నాయక్, రమావత్ విజయ, శ్రీను, సీఐటీయూ నాయకులు మోహన్‌నాయక్, అలీ వెంకటయ్య, శ్రీను, కుర్ర రాజునాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

హలియా : 1886లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన పోరాటఫలితంగా సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని



మాడుగులపల్లి

నేడు మోడీ ప్రభుత్వం నిరంకుశంక చట్టాల సవరణ పేరుతో ప్రయివేట్ యాజమాన్యాలకు కొమ్ముకాస్తుందని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. సోమవారం ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో రైస్ మిల్ బజార్ హమాలి రిక్షా భవన నిర్మాణ కార్మికులు, మార్కెట్ హమాలి, వివిధ కార్మికుల అడ్డాల వద్ద మేడే కార్యక్రమాన్ని జరుపుకొని జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, నాయకులు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, పొదిల వెంకన్న, కారంపొడి ధనమ్మ, ఏసోబు, అన్నపాక శ్రీను, జాను, పరశురాం, ఖలీల్, యాదయ్య, పేరూరు శ్రీను, గణపతి, జాన్మియా, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం :త్రిపురారం మండల పరిధిలోని పెద్దదేవులపల్లి గ్రామంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సోమవారం ముఖ్య అతిథిగా మిర్యాలగూడ మాజీ



చండూరు

ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొప్పు వెంకన్న, సిహెచ్ లక్ష్మయ్య, సిహెచ్ సుధాకర్, మేకల వెంకన్న, ఎస్.కె జానీ, పడిశాల సైదయ్య, సిపిఐఎం నాయకులు, సిఐటియు నాయకులు ,కార్మిక సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మికుల పొట్టగొడుతున్నదని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం ప్రపంచ కార్మికుల



మునుగోడు

దినోత్సవం సందర్భంగా మండలంలోని కుక్కడం విశాఖ ఇండస్ట్రీలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, దండెంపల్లి సత్తయ్య, కంభంపాటి పర్శరాములు, నాయకులు బొంగర్ల యల్లయ్య,షేక్ సయ్యద్,బొంగర్ల శ్రీను,గుడుగుంట్ల శ్రీధర్,బొంగర్ల వెంకటయ్య,బొమ్మకంటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : ఎనిమిది గంటల పని విధానం కార్మికుల హక్కుల కోసం ప్రాణాలర్పించిన మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మిక



నల్లగొండ రూరల్

వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సోమవారం మేడే దినోత్సవం పురస్కరించుకొని మునుగోడు మండల కేంద్రం పలివెల, గూడపూర్ కొంపెల్లి గ్రామాలలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, నాయకులు మిర్యాల భరత్, యాసరాని శ్రీనివాస్, వేముల లింగస్వామి , యాట యాదయ్య , పగడాల కాంతయ్య , నారగోని నరసింహ , యాసరాని శివ , రెడ్డి మల్ల యాదగిరి , ఎర్ర అరుణ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి

- **మోడీని గద్దె దించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలి**
- **మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

దేశంలో అన్ని వర్గాల సంక్షేమాన్ని విస్మరించి ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దించడమే లక్ష్యంగా మే డే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలని సిపి ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మేడేను పురస్కరించుకొని సీఐటీయూ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాలు ఆవిష్కరించి స్థానిక పాత బస్టాండ్ వద్ద జరిగిన సభలో మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వివిధ రకాల మతాలు, సాంప్రదాయాలు గల మనదేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రజల మధ్య మతాల పేరుతో చిచ్చు పెడుతూ పాలన సాగిస్తున్నారన్నారు. విపరీతంగా ధరలు పెంచి సామాన్య ప్రజలను జీవనం సాగించలేని దుస్థితిలోకి నెట్టివేశారన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించలేని దద్దమ్మ ప్రధాని మోడీ అని విమర్శించారు .రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం రానున్న నాలుగు నెలల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ ఆ దిశగా ముందుకు వెళ్లినట్లయితే ప్రజల ఆశీర్వాదంతో ఆయన అనుకున్న విధంగా తిరిగి అధికారంలోకి వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. అసంఘటిత రంగంలో ఉన్న సుమారు కోటి మంది కార్మికుల సంక్షేమానికి తప్పక చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు , జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, భూక్య పాండు నాయక్, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, కౌన్సిలర్ త్రివేణి, భవన నిర్మాణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్, నాయకులు తుమ్మకొమ్మయోన, మురళి, వెంకటరెడ్డి ,వీరమల్లు, లింగమ్మ ,పులిచింతల వెంకటరెడ్డి, వెంకటనారాయణ, నరసయ్య, వీరయ్య ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాలకీడు : మండల కేంద్రంలో మేడే ఉత్సవాలను సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని వీధి వీధినా రెడ్ టీ షర్టులు, ఎర్రజెండాలతో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినదిస్తూ డప్పు చాటింపులతో కదం



సూర్యాపేట

తొక్కారు. భారీగా హాజరైన వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులతో నూతన మండలంలో ఎర్రజెండాలు రెపరెపలాడాయి. సిఐటియు జిల్లా నాయకుడు కందగట్ల అనంత ప్రకాష్, ఉమ్మడి నేరేడుచర్ల మండల మాజీ జడ్పిటిసి ముషం నరసింహ లు మాట్లాడుతూ, మే డే విశిష్టతను, కార్మికుల హక్కులను, బాధ్యతల గురించి వివరించారు. అమెరికాలోని చికాగో నగరంలో పురుడు పోసుకున్న ఎర్రజెండా నేపథ్యాన్ని కార్మిక సోదరులతో పంచుకున్నారు. అమరులైన ఇరుకు బిక్షం, పెద్దులు స్తూపాల వద్ద నివాళులర్పించారు. కార్మిక చట్టాలను కాల రాస్తున్న బిజెపికి పార్టీలకతీతంగా ప్రజాస్వామ్యవాదులు, లౌకిక శక్తులు ఏకమై, తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వేముల రామయ్య, రహీం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, కొండ పెద్ద ఎల్లయ్య, వడ్డే సైదయ్య, వీరభద్రం, ఏసురత్నం, ఎంపీటీసీ దొంగల వెంకటయ్య పురుషోత్తం రెడ్డి, రాజు నాయక్, కార్మికులు అజీద్, మీసాల మహేష్, తిరుపతయ్య, కోటేశ్వరరావు, అబ్దుల్లా లతో పాటు మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.

డెక్కన్ ఫ్యాక్టరీలో

కార్మికులకు, కర్షకులకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి స్పష్టం చేశారు. మండల కార్మిక విభాగం నాయకుడు కత్తి దానయ్యతో కలిసి డెక్కన్ ఫ్యాక్టరీ సమీపంలో మేడే ఉత్సవాల్లో భాగంగా, జెండాను ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మహంకాళి గూడెం సర్పంచ్ శ్వేతా విజయ్, కాటా కోటిరెడ్డి, వెంకటరెడ్డి, మరియదాసు, పిడమర్తి ప్రేమ్ కుమార్, పెరుమళ్ళ సతీష్, వంశీ ఫ్యాక్టరీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కార్మికులకు అండ సిఐటియు జెండా అని సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగిరి వెంకటనారాయణ అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుండి సిఐటియు కార్యాలయం వరకు బారి ర్యాలీ నిర్వహించారు. అనంతర పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా



హుజూర్‌నగర్‌టౌన్

ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిఐటియు సీనియర్ నాయకులు జుట్టు కొండ బసవయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెల్ది పద్మావతి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, సిపిఎం నాయకులు డాక్టర్ సూర్య నారాయణ, దాసరి శ్రీనివాస్, నక్క గోపి, నారదాసు శ్రీనివాస్, సాయికుమార్, గంట నాగరాజు, పి కాటయ, కొండలు, కిషోర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పోరస్ లేబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో

కేంద్ర ప్రభుత్వం కార్మికులకు రోజుకు పనిగంటలు12 గంటల విధానాన్ని తీసుకొచ్చింది కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినానికై మరో ఉద్యమానికి సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు ,



అర్వపల్లి

ఉపాధ్యక్షులు ఎస్ రాధాకృష్ణలు పిలుపు నిచ్చారు.సోమవారం మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో పోరస్ లేబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ముందు సిఐటియు జెండా ఎగరేసి వారు మాట్లాడారు. అనంతరం రామాపురం క్రాస్ రోడ్ నుండి నల్లబండగూడెం చిమిర్యాల క్రాస్ రోడ్డు వరకు కార్మికులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కోల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కాలసాని సురేష్, కోశాధికారి మైలార్శెట్టి కోటేశ్వరరావు, కార్మికుల నాగభూషణం, ఎం రాజా, బి రామారావు, ఎం హేమ సుందర్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

పలు పార్టీల ఆధ్వర్యంలో...

పట్టణంలోని ఆయా పార్టీల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని జండా ఆవిష్కరించారు. ఐ ఎన్ టి యు సి ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పారా సీతయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన మేడే వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం క్రాస్ రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు.ఏఐటీయూసీ మేకల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ దాని అనుబంధ కార్మిక సంఘం అయిన ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పట్టణంలోని లాల్ బంగ్లా వద్ద , కోమరబండ గ్రామంలో పార్టీ, కార్మిక సంఘం దిమ్మెలపై మూడు చోట్ల జెండాల ఆవిష్కరణ చేసి మేడే అమరులకు ఘనంగా నివాళ్లు అర్పించి, చికాగోలో చిందిన అమరుల నెత్తురు సాక్షిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. అదేవిధంగా మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి సిపిఐ జెండాను ఆవిష్కరించి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వర రావు,పార్టీ అధ్యక్షులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు,అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐఎఫ్టియు నాయకులు మద్దెల ప్రతాప్, టిఆర్ఎస్ నాయకులు చందు నాగేశ్వరరావు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతగిరి: కార్మికులకు అండ ఎర్రజెండా అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ అన్నారు. స్థానిక అనంతగిరి మండలంలో మేడే సందర్భంగా వివిధ గ్రామాలలో సీపీఐ(ఎం), సిఐటియు జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జుట్టుకొండ వీరయ్య, కోటేశ్వరరావు, గోపతి బిక్షమయ్య, శ్రీనివాసరావు, కె చిన్న వెంకటేశ్వర్లు, కే పెద్ద వెంకటేశ్వర్లు, వెంపటి శ్రీనివాస్ ,గోపతి గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్నంలో మే డే సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం గాంధీ పార్క్ వద్ద జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని కార్మికులంతా ఐకమత్యంగా పోరాటం చేసినట్లయితే తమరు సాధించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గుండా రమేష్ గాంధీ పార్క్ వద్ద జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, ఎల్లావుల రాములు, దేవర మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వరు, పాల్గొన్నారు.

చిలుకూరు : వాడ వాడల ఎర్రజెండాలతో కమ్యూనిస్టులు ఉద్యమించిన తీరు హర్షించదగ్గ విషయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జే.నరసింహారావు అన్నారు. సోమవారం మండలంలోని బేతవోలు చిలుకూరు కొండాపురం ఆచార్యగూడెం, చిన్నారిగూడెం గ్రామాలలో ఎర్రజెండాలను ఎగురవేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగాటి చినరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారా సాని వెంకటేశ్వర్లు, బత్తిని వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మైలార్ శెట్టి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మునగాల :మండలంలోని వివిధ గ్రామాల్లో సీపీఐ (ఎం) పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా మేడే ఉత్స వాలను నిర్వహించారు. ఈ సందర్భం గా పార్టీ కార్యాలయాల ముందు జండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటే శ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, నర్సింహులగూడెం మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, నాయకులు పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి బచ్చలకూర స్వరాజ్యం, ఎస్ కె సైదా, నందిగామ సైదులు, ఆరె రామకృష్ణారె డ్డి, పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సిఐటియు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లు రద్దు అయ్యేంతవరకు అలుపెరుగని పోరాటాలకు కార్మికవర్గం సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధనియాకుల శ్రీనివాస్, గుంజ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో

ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా బీఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గూడపూరి ఉపేందర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ ఊరుకొండ జానకమ్మరాధాకృష్ణ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు తూముల ఇంద్రసేనారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, గ్రామ అధ్యక్షుడు ఒగ్గు గోపి, ప్రధాన కార్యదర్శి షేక్ రహ్మాన్, పిఎసిఎస్ డైరెక్టర్ గూడపూరి రవి, కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, ఒగ్గు వీరయ్య, ఒగ్గు కనకయ్య, షేక్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట : ప్రపంచ మానవాళికి దోపిడి నుండి విముక్తి మార్గం చూపించేది ఎర్రజెండా యేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు.సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక భగత్ సింగ్ నగర్ లో మే డే ఉత్సవాలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారులు, దోపిడీదారుల నుండి మానవాళికి విముక్తి ఎర్ర జెండా ద్వారా కలుగుతుందన్నారు. ఎర్రజెండానే పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సంఘటితంగా అందరిని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. పాలకులు ప్రజలపై బారాలు మోపితే ప్రజలకు గుర్తొచ్చేది ఎర్రజెండాని తెలిపారు. పెట్టుబడిదారులకు ,కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్న ప్రభుత్వాలపై ఎర్రజెండా నాయకత్వంలో ఉద్యమాలను ఉధృతం చేసినప్పుడే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు, సిపిఎం శాఖ కార్యదర్శి కోటా సృజన, సభ్యులు తిరుపతమ్మ, అమృతమ్మ, నిర్మల,భీష్మా రెడ్డి, నాగమణి,నారాయణ, అంజయ్య, లక్ష్మయ్య,



సూర్యాపేట

సతీష్, సూర్య తేజ, సాయి తేజ,నరేష్, సిద్దు, సహస్ర, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది గంటల పని దినం కోసం చికాగో నగరంలో జరిగిన పోరాటం విజయవంతమై నేడు మే డే ను జరుపుకుంటున్నామని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు అన్నారు. ఈ మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమించి మన హక్కుల్ని కాపాడుకోవాలని ఆయన ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా సోమవారం స్థానిక ఆ సంఘం జిల్లా కార్యాలయంలో పతాకాన్ని ఎగురవేసి ఆయన మాట్లాడారు." ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్ సోమయ్య కోశాధికారి జి వెంకటయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు జె. యాకయ్య, జిల్లా కార్యదర్శులు ఎస్. కె.సయ్యద్, వీరారెడ్డి, బి.ఆడమ్,ఆడిట్ కమిటీ సభ్యులు పల్లె.అనిల్ కుమార్,చిలక.రమేష్, డి.లాలు, సోషల్ మీడియా కన్వీనర్ డి. శ్రీనివాస చారి,అకడమిక్ సెల్ కన్వీనర్ రాంపల్లీ .శ్రీను, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బి. ఆనంద్, మండల బాధ్యులు డి బాలాజీ , తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలను సోమవారం నిర్వహించారు. ఆ పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అన్ని గ్రామాలలో గ్రామ శాఖ కార్యదర్శిలు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అలిపురం సంజీవరెడ్డి బొజ్జ శ్రీను పోలేపాక నగేష్ కూసు సైదులు కందాల కృష్ణారెడ్డి ,ఎర్ర ఉప్పల్ రెడ్డి శ్రీను, బత్తుల తిరుమలేశు, ఉప్పుల రమేష్ ,హరీష్, మహబూబా ,తదితరులు పాల్గొన్నారు.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో,,,,,, జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పెద్దింటి రంగారెడ్డి శ్రీనివాసరెడ్డి ,మందడి భూపాల్ రెడ్డి, మున్న అశోక్ , ఐఎఫ్టియు ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య,, దేశోదు మధు తదితరులు పాల్గొన్నారు.



కోదాడరూరల్

నేరేడుచర్ల : మేడే సందర్భంగా పట్టణ కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆ సంఘం మండల కన్వీనర్ నీలా. రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు,జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ మాట్లాడుతూ చికాగో నగరం లో కార్మికుల రక్త తర్పణంతో సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి సిరికొండ శీను సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య ,అనేగంటి మీనయ్య, పాతూరి. శ్రీను, ఎడ్ల సైదులు, ఎస్కే ఆఫీజ్, మొగిలిచర్ల రుద్రమ్మ, కుంకు ఆదిలక్ష్మి, కృష్ణవేణి, భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షులు యారవ. శ్రీనివాస్ బొల్లేపల్లి శీను, తాడోజు శ్రీను, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోతే : చికాగో అమరవీరుల స్ఫూర్తితో పాలకుల అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు .సోమవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను పురస్కరించుకొని ఆ పార్టీ పార్టీ దాని అనుబంధ సంఘాలైన భవన నిర్మాణ కార్మికులు ,పారిశుధ్య కార్మికులు హమాలీ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు రాఘవాపురం ఎక్స్ రోడ్డు రాఘవాపురం సిరికొండ బుర్కచర్ల గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి వేస్తూ కార్మిక ప్రయోజనాలకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు, కాంపాటి శ్రీను ,నాగ మల్లయ్య ,కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య ,బానోతు లచ్చిరాం ,రావుల వెంకన్న, రేపాల వెంకన్న హుస్సేన్, రవిచంద్ర, కొత్త వీరారెడ్డి, జలగం తిరుపతయ్య, ఒగ్గు సైదులు, దోసపాటి ఈదయ్య, తదితరులు పాల్గొన్నారు.

న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పాటు రావి పహాడ్ ఉషానవాద గ్రామాలలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసబ్ డివిజన్ కార్యదర్శి కునుకుంట్ల సైదులు డివిజన్ నాయకులు కాకి మోహన్ రెడ్డి, కోట మధుసూదన్ రెడ్డి, పి వై ఎల్ జిల్లా నాయకులు వీరబోయిన రమేష్ ,మాజీ ఎంపీటీసీ పొడ పొంగి ముత్తయ్య, పి వై ఎల్ డివిజన్ నాయకులు బండి రవి ఏఐకేఎంఎస్ గ్రామ అధ్యక్షులు లింగయ్య , తదితరులుపాల్గొన్నారు.

నడిగూడెంలో ఘనంగా మేడ ఉత్సవాలు నవ తెలంగాణ మూతి నడిగూడెం మండల కేంద్రముతో పాటు పది గ్రామాల్లో సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో 10 గ్రామాల్లో మేడే ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మే డే విశిష్టతను కార్మికులకు వివరించారు మేడే ఉత్సవాల లో జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మండల మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్ ఏనుగులు వీరాంజనేయులు బృందావన పురం సర్పంచి బెల్లంకొండ హనుమయ్య రేఖ తిరుపతయ్య సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్కే సైదా హుస్సేన్ పి అనిల్ పి నాగమణి వెంకటేశ్వర్లు ఎస్కే మస్తాన్ రాములు బొడ్డు వెంకటనారాయణ కేసగాని భద్రయ్య సతీష్ రెడ్డి పిచ్చయ్య వెంకన్న పాల్గొన్నారు

చివ్వేంల : మే డే సందర్భంగా మండలవ్యాప్తంగా వాడవాడలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ ఇట్టమల్ల ఏసోబు జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బచ్చలకూర రామ్ చరణ్ ,జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, మండల కమిటీ సభ్యులు కలగాని సోమయ్య, బొప్పాని సులోమాన్,సిపిఎం నాయకులు స్టాలిన్, బచ్చలి కన్నయ్య, జాన్ రెడ్డి, లక్ష్మి ,బుర్రి ఎలిషా, సోమయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఎస్ : మే డే సందర్భంగా ఏపూర్ గ్రామంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిరే అప్పయ్య జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు సాన బోయిన ఉపేందర్ శాఖ కార్యదర్శి నూకల గిరి ప్రసాద్ రెడ్డి , బిక్షం,ముత్తయ్య , ఎరుకల నాగరాజు మల్లయ్య, లింగయ్య, నవిల వెంకన్న, మహేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కార్పొరేట్ల, గుత్తా పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం పరితపించే ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలు సాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పేర్కొన్నారు.మేడే సందర్భంగా మండల కేంద్రంలో అరుణా పతాకం ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రపంచ పెట్టుబడి దారీ వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందని, మోడీ చెపుతున్న విజన్ విఫలం అయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ , మండల నాయకులు సిగ వెంకన్న సంపతి వెంకన్న, చెన్నబోయిన వీరయ్య ,వజ్జే సైదయ్య, వజ్జె వినయ్ యాదవ్, జమడగుంట్ల కృష్ణయ్య, కొమ్ము విజయ్, దేవరకొండ యాదయ్య ,పనస భద్రయ్య మర్రి సైదులు ,జాటో సుధాకర్, రామావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మి నరసింహ స్వామి ప్రైవేట్ ఎలక్ట్రీషన్ టెక్నీషియన్ యూనియన్ జాజిరెడ్డిగూడెం ఎలక్ట్రీషన్ మిత్రులు ఎలక్ట్రీషన్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమాన్ని బైరబోయిన భూమయ్య బరిక శ్రీనివాసులు జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల చెందిన నాయకులు. వివిధ గ్రామాల చెందిన అధ్యక్షులు గ్రామాల్లోజండా ఆవిష్కరణ నిర్వహించారు కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు

సూర్యాపేట కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ ముందు ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య రాంజీ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులగులాం హుస్సేన్,కోశాధికారి గోగుల వీరబాబు, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు నాగేందర్, జిల్లా నాయకులు జీవన్, వాజీద్, రమేష్, సైదులు, పర్శురామ్,సుధాకర్, రాజశేఖర్, సందీప్, సునీల్,నగేష్, పద్మ,శైలజ, వెంకటమ్మ, హుస్సేన్,సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్: నీకోసం నువ్వే పోరాడకుండా, నలుగురి కోసం పోరాడు అని ట్రాక్టర్ ఓనర్స్ అధ్యక్షుడు మానక ఎల్లయ్య స్వామి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయిని గూడెం గ్రామంలో మేడే జెండాను ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షుడు మానక ఎల్లయ్య స్వామి ఆవిష్కరించి మాట్లాడరు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మెకనబోయిన సైదమ్మ, సీపీఐ ఎం పార్టీ మండల నాయకులు మెకనబొయిన శేఖర్,కొప్పుల రజిత,మందడి రాంరెడ్డి,కామళ్ల లింగయ్య, పిట్టల వెంకన్న, నల్లమెకల సైదులు,పల్లపు రజిని కుమార్,భాస్కర్,అశోక్, నరేష్,నగేష్,వేణు,మహేష్, తిరుమలేశు ,తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : కార్మికుల హక్కుల సాధన కోసం సాగిన మహెూజ్వల చికాగో కార్మికుల పోరాటం స్ఫూర్తి తో నేడు భారతకార్మిక వర్గం ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపు ఇచ్చారు.మేడే సందర్భంగా మండల కేంద్రంలో జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా ఆదాని అంబానీ లకు కట్టబెడుతోందన్నారు. పట్టణ కేంద్రంలో వాడ వాడాలో అరుణా పతాకాలు ఎగురవేసి మేడే ఉత్సవాలు జరిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, కడెం లింగయ్య,కడారి లింగయ్య, మిట్టపల్లి లక్ష్మి,నియమాలు యాకయ్య,వైనం సోమయ్య,మిర్యాల యాదయ్య, బిందెల అబ్రహం,తోపులాటలో సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో అన్ని యూనియన్ల ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించి జెండాలు యూనియన్ అధ్యక్షులు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బీఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ ,హమాలీ యూనియన్ అధ్యక్షుడు ఏనుగుల రామచంద్రు ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి యాదగిరి, ఏనుగుల వెంకన్న, దాసు, మాణిక్యం, బసవయ్య, మేడి నగేష్, నరసయ్య, రఫీ, వెంకట్ పాల్గొన్నారు.

తుంగతుర్తి :మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సోమవారం కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే ఉత్సవాలను సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు,ఏఐటీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు బొంకూరు శ్యాంసుందర్,న్యాయవాది రాజారాం, కోటా రామస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం, రైతు సంఘం జిల్లా నాయకులు పల్లా సుదర్శన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నగేష్,రమేష్, సీపీఐ(ఎం) నాయకులు విష్ణుమూర్తి,అంతయ్య, ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు బోర నరేష్, శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సామేలు, పాలకుర్తి లచ్చయ్య, కార్మిక సంఘాల నాయకులు పాల్వాయి పున్నయ్య,హుస్సేన్,బొంకూరి ఎల్లయ్య, వీరస్వామి, యాదయ్య వంగ శంకర్ జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల త్యాగ ఫలితమే మేడే

నవతెలంగాణ-నకిరేకల్

కార్మికుల త్యాగ ఫలితమే మే డే అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. సోమవారం పట్టణంలో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే జెండాలను వాడవాడలా ఎగరవేశారు. పట్టణంలోని పన్నాల గూడెం నుండి మెయిన్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యానాల కృష్ణారెడ్డి, బచ్చుపల్లి ప్రకాశరావు, మండల కమిటీ సభ్యులు మర్రి వెంకటయ్య, సాకుంట్ల నరసింహ, ఒంటెపాక



కృష్ణ, కొప్పుల అంజయ్య, సిహెచ్ నాగమణి, బౌరోజి ఇందిర, రాములు, ఎస్ వీరయ్య, బి కృష్ణ , అక్కెనపల్లి సైదులు, మరి బక్కయ్య పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక, కర్షకలోకానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం మేడే శుభాకాంక్షలు తెలుపుతూ పన్నాల గూడం క్యాంపు కార్యాలయం, నకిరేకల్ సెంటర్ లో జెండా ఆవిష్కరణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూజర్ల శంభయ్య , మండల నాయకులు, కార్మిక విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకర్ కుటుంబానికి అండగా మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఆపద సమయంలో తాను ఉన్నానని అపన్న హస్తం అందించే రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మారోమారు తన ఉదారతను చాటుకున్నారు. సూర్యాపేటలోని కాశింపేటలో రోడ్డు ప్రమాదం లో మరణించిన మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిరపంగి శంకర్ కుటుంభ సభ్యుల కోసం సోమవారం సొంత నిధులతో ఇంటి నిర్మాణానికి ఆయన శంకస్థాపన చేశారు.శంకర్ ఇద్దరు కూతుర్లు, బార్య తో కలిసి కొబ్బరి కాయ



కొట్టి శంకుస్థాపన చేసిన మంత్రి తానున్ననంటూ ధైర్యం చెప్పారు. బీఆర్ ఎస్ నాయకులు రామగిరి నగేష్ ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్స్ లక్ష్మీ మకత్ లాల్, బాషా మియా, శ్యామ్, లింగయ్య, పరమేష్, జనార్దన్ రెడ్డి, గోవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై 3 ఫిర్యాదులను అందుకున్నారు. రెవెన్యూ శాఖ 2, జిల్లా విద్యా శాఖ 1 స్వీకరించారు.ప్రజావాణి స్వీకరణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం నాగేశ్వరావు చారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- రాజాపేట

మండల కేంద్రానికి చెందిన ఎర్రోళ్ల లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబానికి గొంగిడి ఫౌండేషన్ ద్వారా రూ.5 వేల ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. అదేవిధంగా నవభారత్ యూత్ అసోషియేషన్ వారు రూ.5వేల ఆర్థిక సహాకం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ సందిల భాస్కర్ గౌడ్, ఆడపు ఈశ్వరమ్మ శ్రీశైలం ,రేగు సిద్దులు, ఎర్ర గోకుల జశ్వంత్, కాకల ఉపేందర్, ఎడ్ల బాల్ లక్ష్మి, చింతల దాసు ,సగ్గు అంజి, పెద్దోళ్ల ప్రభాకర్, రాంగళ్ళ శ్రీను, కృష్ణ, విజయ్ ,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వాడవాడనా మేడే ఉత్సవాలు



ఆలేరుటౌన్

నవతెలంగాణ -బీబీనగర్

మేడే అమరవీరుల పోరాట స్ఫూర్తితో దేశంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ కార్మికులకు పిలుపునిచ్చారు, ప్రపంచ కార్మిక దినోత్సవం 137 సంవత్సరాల రోజు సందర్భంగా నిర్వహించిన మేడే వేడుకలను బీబీనగర్ మండల కేంద్రంతో పాటు జమ్మిలాపేట్, గ్రామాంలో సిఐటియు కార్మిక జెండాలను ఆవిష్కరించారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల 8 గంటల పని చేయడం కోసం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో కార్మికులు ప్రాణ త్యాగాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, బండారి శ్రీరాములు, వెంకటేష్, ఎల్లంల సత్యనారాయణ, ఈశ్వర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: కార్మికుల కర్షకుల పోరాడు సాధించిన హక్కులను నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు అన్నారు. ఆలేరు పట్టణంలో సోమవారం ఆ పార్టీ కార్యాలయం వద్దఆయన జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఆ పార్టీ కార్యాలయం నుండి ఆలేరు బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు .బస్టాండ్ వద్ద జెండాను ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎంఎ.ఇక్బాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ధూపటీ వెంకటేష్, సిఐటియు మండల కన్వీనర్ మోడీగారి రమేష్, శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు బోడభాగ్య, సిపిఎం నాయకులు తాళ్లపల్లి గణేష్ ,ఎలుగల శివ, కాసుల నరేష్, వడ్డేమాన్ బాలరాజు, మొరిగాడి మహేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుగ్గ నవీన్, మొరిగాడి అజయ్, వడ్డేమాన్ విప్లవ్, చింతల నాగరాజు, మోరిగాడి అంజయ్య , మొగిలి పాక కృష్ణ , సూతగాని సత్య రాజయ్య గొడుగు దాసు ,ఎక్కాలదే భాస్కర్, ఘనగాని రాజు, ఎర్ర రాజు, బండ శ్రీను, కూరెళ్ళ రవి, మోరిగాడి లక్ష్మణ్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పట్టణం లోని 4వ వార్డు లో సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఆ పార్టీ కార్యాలయం, బస్టాండ్ ఆవరణలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ఆయిల్ సత్తయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షుడు పుట్ట మల్లేశం, గంగుల శ్రీనివాస్,చైర్మన్ మొగులగని మల్లేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపక నాగరాజు, కార్మిక విభాగం అధ్యక్షుడు కర్రె రాజు, గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి సర్పంచ్ లు ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,బండ పద్మ పర్వతాలు,కోటగిరి పాండరీ, వడ్ల నవ్య శోభన్ బాబు,జంగ స్వామి,సుంచు మహేందర్,మహిళ అధ్యక్షురాలు క్యాసాగాళ్ల అనసూర్య టిఆర్ఎస్వి అధ్యక్షుడు మామిడాల భానుచందర్, పిఎసిఎస్ డైరెక్టర్లు గువ్వల నర్సింహులు, అరే మల్లేష్, పట్టణ మండల నాయకులు సీసా రాజేష్, మాదాని తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మేడే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీరాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ లు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పని దినాలు 12 గంటలు పెంచాలని కార్మిక చట్టాలు కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అమ్ముతూ కార్పొరేట్లకు దేశ సంపద దోచిపెడుతుందనారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, మండల కమిటీ సభ్యులు గూను గుంట్ల శ్రీనివాస్, మోటి ఎల్లయ్య , కొండాపురం యాదగిరి, ఎల్లంల వెంకటేష్, జిట్టా అంజిరెడ్డి, సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు ఏదునురి వెంకటేశం, కూకుట్ల కృష్ణ, బాలయ్య బండి, శీను, కొల్లూరు సిద్దిరాజు, భూపాల్ రెడ్డి, బొల్లెపల్లి కిషన్, పాండు, దయ్యాల మల్లేష్, తోటకూరి గణేష్ , తెల్లూరి మాణిక్యం, నరసింహ మల్లయ్య లు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణం మండలంలో సీపీఐ(ఎం), సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు మాట్లాడుతూ ఆనాడు కోసం పోరాటాలు చేసి సాధించుకుంటే నేడు అధికారంలో ఉన్న బీజేపీప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. జెండాను ఆ పార్టీ మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే. లతీఫ్ ఎస్ కే.షరీఫ్ కానుగంటి రామచందర్ ,బంద్రెడ్డి ఈశ్వర్ రెడ్డి, సీపీఐ ఆధ్వర్యంలో గ్రామాలలో పార్టీ జెండాలను ఎగురవేశారు. మేడే సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులను సన్మానించారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీ, టాంగా, ఆటో, చిన్న వ్యాపారుల, మున్సిపల్, మోటార్ వెహికల్, భవన నిర్మాణ కార్మికుల సంఘాలు జెండాలను ఎగురవేశాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి జిల్లా జానకి రాములు, మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, సీనియర్ నాయకులు బబ్బురి నాగయ్య మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మండల కార్యవర్గ సభ్యులు రాయగిరి బాలకిషన్,గోపగాని రాజు, మాటూరు మల్లయ్య, పేరబోయిన బంగారి, మునుకుంట్ల నర్సమ్మ, అరే పుష్ప,ముక్కెర్ల పెంటయ్య, ,తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని శర్బనాపురం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. ఆ పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య బుగ్గ నవీన్, శాఖ కార్యదర్శి కారె రాజు, మాజీ సర్పంచ్‌లు సైదాపురం నర్సయ్య, సూదగాని నర్సమ్మ, నాయకులుసిరిగిరి స్వామి, బుగ్గ ఎర్రయ్య, బద్దం ముత్తిరెడ్డి, సూదగాని నరేందర్, అంగడి నగేష్, గడ్డమీది యాదగిరి, సూదగాని చంద్రకళ, సత్యలక్ష్మి, సిరిగిరి అయిలమ్మ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో మేడే సందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గర్దాస్ నర్సింహ, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్ తుర్కపల్లి సురేందర్ కల్యూరి రామచందర్ చీర్క శ్రీశైలం రెడ్డి, మండల కమిటీ సభ్యులు కర్ణకంటి యాదయ్య మొగిలి పాక గోపాల్ కందడి సత్తిరెడ్డి,కవిడే సురేష్,దుబ్బ లింగం,భీమనబోయిన జంగయ్య, వివిధ శాఖల కార్యదర్శులు మెట్టు రవీందర్ రెడ్డి బొడ్డుపల్లి బిక్షపతి గుండెపురి నరసింహ వలిగొండ పట్టణ సహాయ కార్యదర్శి ధ్యాన బోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు .

రాజాపేట : మే డే పురస్కరించుకొని మండలంలో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు మాట్లాడారు. బీజేపీఅనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బబ్బూరి పోశెట్టి ,బొందుగుల సర్పంచు కంచర్ల శ్రీనివాసరెడ్డి ,ఉపసర్పంచ్ కలకొండ బ్రహ్మాచారి, అమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం ,జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొద్దుల ఆదినారాయణ, మండల అసిస్టెంట్ కార్యదర్శి ఇంజ హేమలత, తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట



సంస్థాన్‌నారాయణపురం



మోత్కూరుమండలంలో

ఆత్మకూర్ ఎం: మేడే దినోత్సవ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్‌టియూసి, బిఆర్ఎస్ కెవి సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు జెడాలను ఆవిష్కరించి ఘనంగా మేడే వేడుకలను జరుపుకున్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆటో యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం గణేష్, కారు ఓనర్స్, డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కానుకుంట్ల యాదగిరి ట్రాలీ ఆటో యూనియన్ మండల అధ్యక్షులు ఎండి అజీముద్దీన్ లు సిఐటియుసిజెండాను, హమాలీసంఘం అధ్యక్షులు కసిరబోయినసత్తయ్య ఏఐటీయుసిజెండాను, మేస్త్రి సంఘం అధ్యక్షులు బండారు సత్యనారాయణ ఐ ఎన్ టి యు సి జెండాను, బి.ఆర్.ఎస్.కె వి జెండాను మండల అధ్యక్షులు ఎండి రషీద్, సీపీఐ(ఎం) పార్టీ జెండాను పార్టీ టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య తోపాటు పల్లెర్ల పార్టీ కార్యదర్శి గుణబోయిన స్వామి పార్టీ కూరేల కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య తిమ్మాపురం పార్టీ కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి తోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కార్మిక సంఘాల నాయకులు జెండాలు ఆవిష్కరించి ఘనంగా మేడే దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జెడ్పిటిసి కె నరేందర్ గుప్తా ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డి , సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్ పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం డి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిసు చందర్ గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి జల్ది రాములు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, మేడి రామ నరసయ్య ఎం సిద్ధులు, పి మల్లేశం, పి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి



భూదాన్‌పోచంపల్లి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మండలంలోని పాలడుగు రాగిబావి గ్రామాలలో నిర్వహించిన మేడే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాలడుగు గ్రామ సర్పంచ్ మర్రిపెళ్ళి యాదయ్య సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, పానిగుల రమేష్, పాలడుగు గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, రాగిబావి శాఖ కార్యదర్శి ఎన్నం వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శి చితకింది సోమరాజు,మెండు శేఖర్ రెడ్డి, ఎన్నం కలమ్మ, కొంపల్లి గంగయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, సైదులు, వెండి యాదగిరి, కోసన ఉప్పలయ్య, శ్యామల శ్రీరాములు, పానుగుల నవీన్ పాల్గొన్నారు

భూదాన్ పోచంపల్లి : శ్రమ దోపిడి వ్యతిరేకంగా పని గంటల హక్కుల కోసం పోరాడి ఎంతోమంది బలిదానాల మే డే అని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి అన్నారు. సోమవారం పిల్లాయిపల్లిగ్రామ పరిధిలో సూపర్ ఫైన్ క్రషర్స్ ,సీఐటీయూ కార్యదర్శి అందేలా బాలయ్య జండా ఎగరవేశారు మద్ద నరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎ ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ రవి వర్కింగ్ ప్రెసిడెంట్ కొంతం వెంకటేష్ కోశాధికారి వాకిటి నరేష్ కార్మికులు పాల్గొన్నారు

మే డే సందర్భంగా బైక్ ర్యాలీ

మండల వ్యాప్తంగా పలు గ్రామాలలోసీఐటీయూ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు చాలా ఉత్సాహంగా జరిగాయని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు. మేడే సందర్భంగా పోచంపల్లిలో నిర్వహించిన జెండా ఆవిష్కరణలో ఆయన మాట్లాడారు.నా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పని గంటల హక్కుల కోసం పోరాడి ఎంతోమంది కార్మికులు చెందిన రోజు మేడే వారోత్సవాలను నిర్వహించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కోడె బాల నరసింహ , నాయకులు కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు గూడూరు బుచ్చిరెడ్డి సిఐటి మండల కన్వీనర్ మంచాల మధు సిపిఎం నాయకులు నెలకండి జంగయ్య కలుకూరి బిక్షపతి రామ్ రెడ్డి అలీ జగన్ రెడ్డి బుగ్గ లక్ష్మయ్య గంగారెడ్డి బిక్షపతి కృష్ణారెడ్డి లక్ష్మయ్య మల్లయ్య అంజయ్య హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

భువనగిరి : మేడే అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని ప్రభుత్వా లు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సి ఐ టి యు అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా భువనగిరి పట్టణ మండలంలో ఉన్న గ్రామ పంచాయతీ మున్సిపల్ తోపుడు బండ్లు పరిశ్రమలలో తదితర రంగాల జండాలను ఎగర వేసుకొని భువనగిరి పట్టణ కేంద్రంలో ఉన్న రైతు బజార్ ఎదురుగా ప్రిన్స్ చౌరస్తా వద్ద గండమల్ల మాథయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చందుపట్ల హమలి కార్మికులు సీఐటీయూలో చేరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ నాయకులు ఊదరి రామచందర్, కిష్టయ్య అంజయ్య, జానీ, మాల

నరసింహ, ఐలయ్య వెంకటేశం, కొండయ్య, కుమార్, రవి, శాంతమ్మ కుమారి, లక్ష్మి పాల్గొన్నారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, వాటి స్థానంలో పాత 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ , వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మిషన్ భగీరథ జిల్లా ఆఫీస్ ముందు జెండాను ఆయన ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ మల్లేశం, నాయకులు బాలరాజు, కుమారస్వామి, శ్రీకాంత్, ప్రసాద్, సంపత్ కుమార్, నాగరాజు, క్రిష్ణ, చంద్రమౌళి, మత్స్యగిరి, నవీన్, నర్సింహ, శ్రీను, ప్రశాంత్, ఉపేందర్, జంగయ్య పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో

అంతర్జాతీయ మేడే కార్మికుల దినోత్సవ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేస్తున్న టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి శ్రీ ఇటికాల మల్లేశం గారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ముక్కెర్ల యాదయ్య గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యోగుల కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలే మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కన్వీనర్ శ్రీ జివి రమణ రావు , జిల్లా ఆడి కమిటీ సభ్యులు గుజ్జ బాలయ్య , కె గోపాల్ , జిల్లా కమిటీ సభ్యులు కంచు గట్లవెంకన్న ,దాకోజు నరేష్ పాల్గొన్నారు .

జిల్లాకేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ బైక్ ,ఆటో ర్యాలీని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు జెండాను ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ హాస్పిటల్, కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్, కొత్త బస్టాండ్ ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగ హైదరాబాద్ చౌరస్తా వద్ద ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి ఇమ్రాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు దాసరి లక్ష్మయ్య సామల భాస్కర్ నాయకులు ముదిగొండ బస్వయ్య, చొప్పరి సత్తయ్య, వల్దాస్ నర్సింహ, వాణి, భాగ్యమ్మ, పుష్ప, పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో సమ్మద్ ఆ సంఘం కార్యాలయం వద్ద మున్సిపల్ అధ్యక్షుడు పడిగెల ప్రదీప్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ,మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీం,28వ వార్డు కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొపంల్లి ముత్తయమ్మ, పానిగుల రమేశ్, శ్శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, రాగిబావి శాఖ కార్యదర్శి ఎన్నం వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, మెండు శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుడూర్ : మండలంలో సీపీఐ(ఎం),సిఐటియు, ప్రజా సంఘాలు ,భవన నిర్మాణ సంఘం,గ్రామపంచాయతీ కార్మికుల,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ మండల కార్యాలయం ముందు కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఆసర్ల బీరుమల్లు జెండా ఎగురవేశారు.ముఖ్యఅతిథిగా ఆ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి జనార్ధన్ రెడ్డి,నాగులపల్లి.దేవగిరి, సీపీఎం మండల కమిటీ సభ్యులు భూపతి నర్సయ్య,చిత్తలూరి మల్లయ్య,శీలం శ్రీనివాస్,చిత్తలూరి స్వామి,భవన నిర్మాణం సంఘం నాయకులు, మల్లేష్,కొండయ్య, తాపే యూనియన్ సంఘం అధ్యక్షుడు గజ్జెల్లి రవి, గ్రామపంచాయతీ కార్మికులు బాలెంల మల్లయ్య,సజ్జు, చంద్రయ్య,రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : మండలంలో సిఐటియు,ఏఐటీయూసీ, సీపీఐ(ఎం), సీపీఐ,సిపిఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో ఘనంగా మేడా ఉత్సవాలను నిర్వహించారు. సీపీఐ(ఎం) అనుబంధ సంఘమైన సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని శేరిగూడెం, చిమిర్యాల,అల్లెందేవి చెరువు, లింగంవారి గూడెం,గుజ్జ,మహమ్మదాబాద్, పుట్టపాక, వావిల్లపల్లి,చిల్లాపురం, కంకణాలగూడెం, కోతులాపురం గ్రామాల్లో కార్మిక జెండాల ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గసభ్యులుదొనూరి నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాసా చారి,మండలకార్యదర్శి దొడ యాదిరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి,దొంతగాని పెద్దలు, చింతకాయల నర్సింహ,లాలయ్యా, పిట్ట రాములు,చాడనర్సింహ,మెరుగు పాండ య్య,గుంటూజు సుదర్శన్చారి,సతయ్య, లాలాయ్య, బొడ్డు అబ్బయ్యమండడి అమరేందర్ రెడ్డి,దాసరి పెద్దులు, జెట్టి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిరూరల్



భువనగిరి



వలిగొండ



భువనగిరి

దోపిడీదారుల దురాగతాలకు వ్యతిరేకంగా శ్రామికులు పిడికిలెత్తిన రోజు మేడే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ - భువనగిరి

దోపిడీదారుల దురాగతాలకు వ్యతిరేకంగా శ్రామికులు పిడికిలెత్తిన రోజు మేడే అనిసీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. సోమవారం మేడే సందర్భంగా స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన జెండాను ఎగురవేసి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రతి ఏటా లక్షల కోట్ల రాయితీలు కట్టబెడుతూ, ప్రజలపై బారాలు చేస్తున్నదన్నారు .దేశమంటే అంబానీ , అదానిలా సొత్తుగా మార్చుతున్నదన్నారు. గ్యాస్ ,పెట్రోల్ ,డీజిల్ తో సహా అన్ని రకాల వస్తువుల ధరలు అడ్డగోలుగా పెంచిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు రూ .15 లక్షల పేదల బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని, ధరలు తగ్గిస్తామని తదితర హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేసిందన్నారు. పోరాడి కార్మికులు సాధించుకున్న హక్కులు నేడు పెట్టుబడిదారులు వారి తొత్తులుగా పనిచేస్తున్న పాలకవర్గాల కబంధహస్తాలలో నలిగిపోతున్నాయని విమర్శించారు. కష్టజీవుల శ్రమకు సరిపడా వేతనం ఇచ్చే యాజమాన్యాలు లేవని తెలిపారు. శ్రమ చేసిన వారికి హక్కులు కల్పించే పాలకులు లేరన్నారు. రాజ్యాంగం కార్మికులకు ఎన్నో చట్టాలను కల్పించినప్పటికీ ప్రభుత్వాలు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. వామపక్షాల ఆధ్వర్యంలో పోరాటాలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి చేయగా కార్మికులకు కొన్ని హక్కులు కల్పించారని చెప్పారు. పశ్చిమబెంగాల్, కేరళ ,త్రిపుర రాష్ట్రాలలో మాదిరిగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి చట్టం చేయాలని వామపక్షాలు పోరాటాలు చేశాయని కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించలేదన్నారు .కార్మికులంతా ఐక్యంగా ప్రభుత్వాలకు, యాజమాన్యాలకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో పోరాడి హక్కుల సాధనకు ఉద్యమించాల్సిన అవసరమైన ఎంతైనా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ , కల్లూరి మల్లేశం దాసరి పాండు,జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, నాయకులు గద్దె నరసింహ, బోడ భాగ్య ,గంధ మల్ల మాతయ్య, ఈర్లపల్లి ముత్యాలు, వడ్డెబోయిన వెంకటేష్ ,వల్దాస్ అంజయ్య, గీస అంజయ్య పాల్గొన్నారు.

నిరుద్యోగులకు కుచ్చుటోపీ

- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ -ఆలేరురూరల్



ఆలేరురూరల్

నిధులు నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు కుచ్చుటోపి పెట్టారని సీఎల్పీ నేత బట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామం లో పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ ఉద్యోగాల నియామకాలపై ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేస్తామన్నారు. అప్పటివరకు నిరుద్యోగ భృతిని చెల్లిస్తామన్నారు. అంతకుముందు గ్రామ సమీపంలో ఉన్న బికేరు వాగును పరిశీలించి . తర్వాత ఆరుట్ల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు .అనంతరం మాట్లాడుతూ ఓట్ల కోసమే పాదయాత్ర కాదన్నారు. కొలనుపాక గ్రామాన్ని ఆరుట్ల రామచంద్రారెడ్డి కమలాదేవి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న గొప్ప వ్యక్తులు అన్నారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో భూములు అమ్మాలంటే కేవలం గొంగిడి దంపతుల దగ్గర పర్మిషన్ తీసుకుంటే సరిపోతుందన్నారు. గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల



ఆలేరుటౌన్

పంపిణీలో రేషన్ కార్డు లేని వారికి కూడా ఇండ్లు ఇవ్వడం దురదృష్టకరమన్నారు .ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ మాట్లాడుతూ బట్టి విక్రమార్క మచ్చలేని నాయకుడిగా పేరు సంపాదించుకున్నాడన్నారు. గ్రామానికి అనుకొని ఉన్న ఐ లెవెల్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని గతంలో ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బంద్రు శోభారాణి మాట్లాడుతూ ఆత్మగౌరవాన్ని గడీల ముందు కేసీఆర్ తాకట్టు పెట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య ,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ,కాంటెస్ట్ ఎమ్మెల్యే కల్లూరి రామచంద్రారెడ్డి ,మండల ఎంపీపీ గంగమల అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, టౌన్ అధ్యక్షుడు ఎజాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు విజేందర్రెడ్డి ,ప్రధాన కార్యదర్శి చాడ రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ ,యువజన విభాగం మండల అధ్యక్షులు లోకేష్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సుంకరి విక్రం ,ముదిరాజ్ సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలు బోయిన ఝాన్సీ, నాయకులు మహేష్ ,కిరణ్,అజయ్, దశరథ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను పలకరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ కొనసాగిన భట్టి పాదయాత్ర

ఆలేరుటౌన్ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సోమవారం ఆలేరు పట్టణం నుంచి కొనసాగింది. ఆలేరు పట్టణంలో పంచాయతీ కార్యదర్శులు సీఎల్పీ నేత భట్టి విక్రమార్కని కలిసి తమ ఉద్యోగాలను ప్రభుత్వం రెగ్యులర్ చేసే విధంగా అసెంబ్లీలో మాట్లాడాలని కోరారు. ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్టు పంచాయతీ కార్యదర్శులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని వివరించారు. ఆ తర్వాత బీరప్ప గడ్డ వద్ద పంచర్ షాప్ నడుపుతున్న రమేష్ వద్దకు వెళ్లి ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు వచ్చిన సంక్షేమ పథకాలు గురించి భట్టి అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నత్తనడకన సాగుతున్న అండర్పాస్ రైల్వే బ్రిడ్జి పనులను పరిశీలించారు. బీడీ కార్మికురాలు పోశం అరుణ తమ సమస్యలను ఏకరువు పెట్టింది. నిరుద్యోగి ఆలేటి బాలరాజు వచ్చి తన ఆవేదనను బట్టితో విన్నవించుకున్నాడు. ఆ తర్వాత హెయిర్ సెలూన్ యజమాని ముత్యాల వెంకటేశ్ వద్దకు వెళ్లి భట్టి విక్రమార్క అతని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఆలేరు నుంచి కొలనుపాక గ్రామానికి వెళ్తున్న పాదయాత్రను చూసి వరి ధాన్యం పండించిన రైతు బైరి భాస్కర్ గౌడ్ భట్టి విక్రమార్క వద్దకు వచ్చి ఆయన పొలంలో తడిసిన ధాన్యం వద్దకు తీసుకువెళ్లి చూపించారు.

మేడే ఉత్సవాల్లో ..

ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా సోమవారం జరిగిన మేడే ఉత్సవాల్లో భట్టి విక్రమార్క ఆలేరులో పాల్గొన్నారు. తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐఎన్టీయూసీ జెండాను భట్టి విక్రమార్క ఆవిష్కరించి మాట్లాడారు.ప్రపంచ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు.

దివీస్‌కు ఉత్తమ యాజమాన్య పురస్కారం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ వారికి సోమవారం మేడే పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం కార్మికశాఖ మేడే పురస్కారం 2023 సుహృద్భవ పారిశ్రామిక సంబంధాలు, కార్మిక సంక్షేమానికి విశేష కృషి చేసినందుకుగాను దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్‌కు ఉత్తమ యాజమాన్య పురస్కారాన్ని హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి దివీస్ వైస్‌ప్రెసిడెంట్ మధుబాబు, జనరల్ మేనేజర్ కె.సుబ్బారావుకు అందజేశారు.

ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షునిగా యాదగిరి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా రామన్నపేట మండలం చిందు కులానికి చెందిన గడ్డం యాదగిరిని ఆదివారం యాదాద్రి పట్టణంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా గౌరవరపు రవికుమార్ డక్కలి, ఉపాధ్యక్షులుగా ఎడబోయిన శ్రీనివాస్ బ్యాగరి, రావుల రాజు హెూలియదాసరి,బందెల విష్ణు మాదసికురువ, కార్యవర్గ సభ్యులుగా వాటం రాంబాబు హెూలియదాసరి,గడ్డం సుదర్శన్ చిందు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు గడ్డం యాదగిరి చిందు రాష్ట్ర అధ్యక్షునికి, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి సంఘ బలోపేతానికి కృషిచేస్తూ ఉపకులాల చైతన్యానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నిరగొండ బుచ్చన్న గోసంగి, ఆదిమూళ్ల వెంకటేష్ హెూలియదాసరి,రాయిల లక్ష్మీనర్సయ్య చిందు,కర్నె రామారావు డక్కలి,కురువ జయరాములు మాదసికురువ,దొంబర దివాకర్, మటపతి నాగయ్య స్వామి బేడజంగం, పస్తాం నరహరి బుడగజంగం, గడ్డం సమ్మయ్య పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమ్మెకు బీసీనేత ప్రవీణ్ కుమార్ మద్దతు

నవతెలంగాణ - రాజాపేట

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్త నిరసన సమ్మెలో భాగంగా రాజపేట మండల కేంద్రంలో సోమవారం నాలుగో రోజు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వాలీబాల్ వేసవి క్రీడా శిక్షణా శిబిరం

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని గొలనుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా మైదానంలో జిల్లా యువజన క్రీడా శాఖ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాలీబాల్ వేసవి శిక్షణా శిబిరాన్ని పూల నాగయ్య సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండెబోయిన మల్లయ్య, సీనియర్ క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి పర్మిషన్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

మా తాతల కాలం నుండి నివాసముంటున్న ఇంటి స్థలానికి ఇంటి పర్మిషన్ ఇవ్వకుండా అడ్డుకుంటూ తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్న పంచాయతీ కార్యదర్శి పైన చర్య తీసుకోవాలని వలిగొండ మండలం వెలువర్తి గ్రామానికి చెందిన కూచుమల్ల దుర్గ కోరారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఇంటి నిర్మాణానికి అనుమతి ఇప్పించాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో తన తాతల కాలం నుండి ఇంటి నిర్మాణాన్ని చేసుకొని నివాసం ఉన్న 260 గజాల స్థలంలో నా తల్లిదండ్రులు బ్యాంకు రుణం పొంది పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు చేశారన్నారు.అటు తరువాత తన తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెందగా నేడు తన నానమ్మ ద్వారా ఇంటి నిర్మాణానికి గ్రామపంచాయతీ కార్యదర్శి అనుమతికి దరఖాస్తు చేసుకోగా కుల సభ్యులందరి చేత ఇల్లు మీదని అని సంతకం చేయించి తన చెబితేనే అనుమతి ఇస్తానని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శుల సమ్మెకుసంఘీభావం

నవ తెలంగాణ- అడ్డగుడూర్

మండలకేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు చౌల్లరామారం సర్పంచ్ నిమ్మన గోటి జోజి సోమవారం సంఘీభావం తెలిపారు. కార్యదర్శులకు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఆయన తో కాంగ్రెస్ గ్రమశాఖ అధ్యక్షుడు లింగాల మధుసూదన్ రెడ్డి ,మందుల సోమన్న ,అల్లం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి :మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శిలకు సోమవారం గ్రామ లకారోబార్ లురమేష్ ,మహేష్ లు సంఘీభావం ప్రకటించారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాహుల్ రెడ్డి, మహేందర్ ,మల్లేష్ ,ఇందిరా, స్వప్న, మీనా, శ్రీకాంత్ రెడ్డి, కనకరాజు, తిరుమల చారి, సర్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పునీత భోజప్ప మహోత్సవ వేడుకలు

నవ తెలంగాణ -వలిగొండ రూరల్

మండల పరిధిలోని నర్సాయగూడెం గ్రామంలో సెయింట్ జోసఫ్ చర్చిలో పునీత భోజప్ప మహెూత్సవ కార్యక్రమం సోమవారం చర్చి ఫాదర్ జోసఫ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తుమ్మల దామోదర్, ఎంపీటీసీ పసల జ్యోతి విజయానంద్, మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య, చర్చి పెద్దలు పాల్గొన్నారు.

అనుమతుల్లేని ఆశాస్త్రీయ విధానాల ద్వారా పండ్లు మగ్గబెడితే కఠిన చర్యలు

- మోతాదుకు మించి ఇథిలిన్ ప్యాకెట్లువాడితే చర్యలు
- ఆహార తనిఖీ, పర్యవేక్షణ ప్రత్యేక అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మోతాదుకు మించి ఇథిలిన్ ప్యాకెట్లు వాటితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆహార తనిఖీ, పర్యవేక్షణ ప్రత్యేక అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి హెచ్చరించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మామిడి మార్కెట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు, సిబ్బంది ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి పండ్లకు ఉపయోగించే ఇథీలిన్ ను పండ్ల మధ్య నేరుగా ఉపయోగించవద్దని సూచించారు. ఖచ్చితంగా ప్రభుత్వ నియమాలను పాటిస్తూ శాస్త్రీయ విధానం ద్వారా మామిడి పండ్లను మగ్గ బెట్టాలని ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. సీజన్ ప్రారంభానికి ముందే వ్యాపారస్తులకు ఏ మోతాదులో ఇథీలిన్ వినియోగించాలో వ్యాపారస్తులకు అవగాహన కల్పించమన్నారు. ఆదేశాలు ఇచ్చినప్పటికి కొంతమంది వ్యాపారులు మామిడి పండ్ల మధ్యలో నేరుగా వాడుతున్నరని, వాటిని పరీక్షల కోసం ల్యాబ్ కు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. పరీక్షలలో వచ్చిన రిపోర్ట్ ఆధారంగా వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనుమతులు లేని పదార్థాలతో కృత్రిమంగా పళ్ళను మాగ బెట్టడం చేయకూడదన్నారు. జిల్లా కేంద్రంతో పాటు కోదాడ, పరిసర ప్రాంతాలలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో జిల్లా ఫుడ్ సేఫ్టీ ఇంచార్జి కృష్ణమూర్తి, కాజా లతీఫ్ పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ఎం మండలంలో భారీ వర్షం

- ఈదురు గాలులకు విరిగిన చెట్లు
- తడిసిన ధాన్యం
- ఉధృతంగాప్రవహిస్తున్న బిక్కేర్ వాగు

నవతెలంగాణ- ఆత్మకూర్ ఎం





మండలంలో ఆదివారం ఈదురు గాలులతో కూడినభారీ వర్షం కురవడంతో రోడ్లపై చెట్లు విరిగిపడ్డాయి వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది మండలంలోని బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. మండల కేంద్రంలోని మోత్కూర్, రాగిర్ ప్రధాన రహదారిపై భారీ వృక్షం విరిగిపడడంతో సుమారు రెండు గంటలపాటు వాహనదారులకు,ప్రయాణికులకు ఇబ్బందులుపడ్డారు. చెట్లను స్థానిక పోలీసులు జెసిబిల సాయంతో తొలగించారు. మండలంలోనిపలు గ్రామాల్లోని రోడ్లపై విరిగిపడ్డ చెట్లను గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించారు.రైతులు ఆరుకాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని విక్రయించేందుకు ఐకెపి సెంటర్లలో పోసిన వరి ధాన్యం రాసులు పూర్తిగా తడిసిపోయినాయి, తడిసిన ధాన్యాన్ని చూసి రైతులు ఆందోళన చెందుతూ కన్నీరు పెట్టుకుంటున్నారు. కురిసిన భారీ వర్షానికి మండలంలోని ప్రధాన బిక్కేర్ వాగు ఉధృతంగా ప్రవహించడంతో మండల కేంద్రం నుండి మెరిపిరాల, కొరటికల్ గ్రామాలకు సోమవారం రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలకు ప్రమాదాలు జరగకుండా, ప్రవహిస్తున్న బిక్కేరు వాగు ల వద్ద ప్రమాద హెచ్చరికల బోర్డులను, రెవిన్యూ సిబ్బందిని తహశీల్దార్ జయమ్మ ఆర్ ఐ సి హెచ్ యాదగిరి అందుబాటులో ఉంచారు. మండలంలోని తుక్కాపురం గ్రామంలోని ఇండ్ల ముందు వేసుకున్న రేకులు ఈదురు గాలులకు పూర్తిగా కొట్టుకుపోయాయి. మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తహశీల్దార్ జయమ్మ ఎస్సై జి మధు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

తడిసినవరిధాన్యాన్ని ప్రభుత్వంకొనుగోలు చేయాలి

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ లోని తడిసిన వరి ధాన్యం రాసులులను ఆ పార్టీనాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలును ప్రభుత్వం వేగవంతం చేయాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఈదురుగాలులకు, వర్షాలకు వరి ధాన్యం రాలిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పట్టణ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య నాయకులు కందడి వెంకటరెడ్డి, స్వామి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కలం కార్మికుల హక్కులను కాపాడాలి -టీడబ్ల్యూజేఎఫ్

నవతెలంగాణ -భువనగిరి



కలం చేతబూని సాగే నిరంతర శ్రామికులు జర్నలిస్టులని వారి హక్కుల ను కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల జలంధర్ అన్నారు.సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు బాబు జగ్జీవన్ రాం సెంటర్లో జర్నలిస్టులు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా వివేకానంద ,జలంధర్ లు మాట్లాడుతూ జర్నలిస్టులు మే డే స్ఫూర్తితో తమ హక్కుల సాధన కొరకు ఉద్యమించాలనిసూచించారు.అక్షరానికి అగ్రహమొస్తే ఆయుధమైతుందని ఆ ఆయుధమే సిరాక్షరాల సంచలనం గా మారి రాజ్యాల్ని సైతం ఆలోచింప జేసిన చరిత్ర ను పాలకులు మరవొద్దని హెచ్చరించారు.నిత్యం జర్నలిస్టులపై దాడులు దౌర్జన్యాలు అధికామయ్యాయని వాటి నిర్మూలనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు.ప్రశ్నిస్తే నిర్బంధాలు దాడులు ప్రజాస్వామ్య విధానానికి విరుద్ధమని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పత్తిపాటి ఆనంద్ కుమార్ పాశం నవీన్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్ జర్నలిస్టులు సిద్ధుల శివ నిమ్మల సురేష్ పల్లెర్ల కుమార్ ఫోటో జర్నలిస్టు కృపానగరం అభిరామ్, నాయకులు మండల అధ్యక్షులు బొల్లెపల్లి అశోక్, చింతల శివ పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ భువనగిరి ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాల భాస్కర్ రావు మాట్లాడుతూ మానవ మనుగడకు అవసరమైన ప్రతి రంగంలో పని చేసే వారంతా కార్మికులేనని, ప్రపంచమే కార్మికులపై ఆధారపడి ఉన్నదని, కార్మికులు లేకపోతే ఈ ప్రపంచం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అససియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య ,ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మురళి మనోహర్ , ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర రావు , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కవిత , ప్రభుత్వ న్యాయ వాదులు, గొరుపల్లి శ్రీని వాస్ రెడ్డి , వంచ దామోదర్ రెడ్డి , గజ్జెల రవీందర్ రెడ్డి, బొబ్బల కేశవ రెడ్డి , గొట్టిపాముల బాబు రావు , గుడ్ల స్వామి సౌజన్య , బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రాజ శేఖర్ రెడ్డి , కోశాధికారి చేగురి ఐలయ్య , లైబ్రరీ కార్యదర్శి డా బొల్లేపల్లి కుమార్ , స్పోర్ట్స్ ఇన్‌ఛార్జ్ ఆకుల మల్లేష్, ఎగ్జిక్యుటివ్ సభ్యులు రేణుక, పల్లేర్ల నరహరి గారు, ఆలేర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డప్పు వీర స్వామి, న్యాయవాదులు బాల కృష్ణా రెడ్డి శెట్టి శ్రీకాంత్ పాల్గొన్నారు.

రాములును పరామర్శించిన హరిశంకర్

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఉప్పల్ లోని ఆదిత్య హాస్పిటల్ చికిత్స పొందుతున్న సన్నిహితులు పెండ్లి రాములు యాదవ్ ని సోమవారం సుదగాని ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు సుధగాని హరిశంకర్ ఆస్పత్రిలో పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని ,మెరుగైన వైద్య చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సప్పిడి పురుషోత్తం రెడ్డి, పెండ్లి మల్లేష్, పంజాల నరేశ్ గౌడ్ పెండ్లి ప్రశాంత్, సుదగాని వేణు , భీమగాని సాయి కిరణ్ , పెండ్లి నవీన్, సుధా గాని ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నూతన న్యాయమూర్తికి ఘన స్వాగతం

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి - భువనగిరి జిల్లా ప్రధాన సీనియర్ సివిల్ కోర్టు కు న్యాయమూర్తిగా బదిలీపై వచ్చిన మురళి మనోహర్ కి న్యాయమూర్తులు బాల భాస్కర్ రావు , నాగేశ్వర రావు గారు, కవిత మరియు భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయ వాదులు, గొరుపల్లి శ్రీని వాస్ రెడ్డి , వంచ దామోదర్ రెడ్డి , గజ్జెల రవీందర్ రెడ్డి , బొబ్బల కేశవ రెడ్డి, గొట్టిపాముల బాబు రావు , గుడ్ల స్వామి, సౌజన్య బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రాజ శేఖర్ రెడ్డి, కోశాధికారి చేగురి ఐలయ్య , లైబ్రరీ కార్యదర్శి డాక్టర్ బొల్లేపల్లి కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా మే డే ఉత్సవాలు

భారీ ర్యాలీ ప్రదర్శన.

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మేడే ఉత్సవాలు మండల వ్యాప్తంగా వీధి వీదిన వాడ, వాడల, సీపీఐ(ఎం), సీఐటీయూ, సీపీఐ, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో 25 కేంద్రాల్లో జెండాలను ఆవిష్కరించారు. నార్కట్ పల్లి మండల కేంద్రంలో సిపి ఐఎం ఆఫీస్ వద్ద సిపి ఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న, కొప్పు శ్రవణ్, దండు రవి, నన్నేసాబ్ మంద గోపాల్, ఆమనగంటి నరేష్, అర్థం శ్రీను, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఆమనగంటి వేణు, ఆమనగంటి అరుణ్, కొల్లితే సైదులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన సీపీఐ(ఎం) ఆఫీసు నుండి అమ్మనబోలు చౌరస్తా దాకా కొనసాగింది. ఈ ర్యాలీలో కార్మికులు, కర్షకులు, కూలీలు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మిక నాయకులు రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ఆర్. వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, కొప్పు శ్రవణ్, దండు రవి, బుల్లెదు సైదులు, మంద గోపాలు, వెంకన్న, మర్రి యాదగిరి, సామ సుఖేందర్ రెడ్డి ,మంద ఎల్లయ్య, చెరుకు శ్రీకాంత్, బీమపాక అంజయ్య, దేశగాని కృష్ణ, నన్నేసాబ్, నరసింహ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో

ప్రపంచవ్యాప్తంగా 134వ మేడే దినోత్సవం సందర్భంగా నార్కట్‌పల్లి సెంటర్లో సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రవణ్ కుమార్ , జిల్లా కమిటీ సభ్యులు ఎండీ.అక్బర్, వెంపటి శ్రీనివాస్, మండల నాయకులు దుబ్బ నరసింహ, శ్రీపతి స్వామి, బొయగురి. లింగయ్య, ఎస్కే షరీఫ్, మేకల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

భారత రాష్ట్ర సమితి కార్మిక వి భాగం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జెండాను జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి ఆవిష్కరించారు.

నల్లగొండరూరల్ : మేడే దినోత్సవం సందర్భంగా సోమవారం గంధం వారిగూడెంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజుయాదవ్ తన క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిల్లి రాములు, గుండె రవి, రేవల్లి యాదయ్య, గోపగోని నర్సింహ, దుబ్బ మైసయ్య, పెరికేటి ముత్తయ్య చారి, అక్కిలిగుంట అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : నాంపల్లి మండల కేంద్రంలో సిపిఐ (ఎం), సి.ఐ.టి.యు మండల కమిటీ ఆధ్వర్యంలో 127 వ ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సిపిఐ (ఎం), సిఐటియు ఆధ్వర్యంలో



నార్కట్‌పల్లి

మండల వ్యాప్తంగా 10 కేంద్రాలలో జెండా ఆవిష్కరణలు చేశారు. భవననిర్మాణ కార్మిక సంఘం, రైస్ మిల్ హమాలి కార్మిక సంఘం, ఆటో వర్కర్స్ యూనియన్, ఆశ వర్కర్స్ యూనియన్, గ్రామపంచాయతీ కార్మికులు, సిఐటియు కార్యాలయం నాంపల్లి, వివోఎలా నిరవధిక సమ్మె 15వ రోజు టెంట్ ముందు, పసునూరు, మేళ్లవాయి, గట్లమల్లేపల్లి, కేతపల్లి, జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం)మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం), సిఐటియు నాయకులు వాషిపాక ముత్తిలింగం, మల్లిరెడ్డి దశరథరెడ్డి, కొమ్ము లక్ష్మయ్య, కొమ్ము ముఖేష్, కొమ్ము వెంకటయ్య హమాలీ కార్మికులు, పూల శివ, పూల గోపాల్, భవననిర్మాణ కార్మికులు, నాంపల్లి శ్రీనివాస్, నెర్లకంటి నారాయ్య, ఈశ్వరయ్య, కామిశెట్టి శ్రీకాంత్, వంగూరి యాదయ్య, పంగ కొండయ్య, నాంపల్లి వెంకటయ్య, నాంపల్లి ఆంజనేయులు, ఆటో కార్మికులు, నాంపల్లి శంకర్, రాజు, నరసింహ, ఆశ వర్కర్స్ ఏదుళ్ళ సునీత, కోరే లలిత, ఏదుళ్ళ కవిత, వివోఎలా సంఘం నాయకులు, ఎస్ కే సైదాబేగం, తదితరులు పాల్గొన్నారు.


మర్రిగూడ

మర్రిగూడ : మర్రిగూడ మండలంలోని పలు గ్రామాలలో సోమవారం ఆయా పార్టీల నాయకులు,కార్మిక సంఘాల నాయకులు పార్టీలకతీతంగా ఐకమత్యంతో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మర్రిగూడ మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి ఈదుల బిక్షంరెడ్డి, జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు, దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ, ఎరుకల నిరంజన్‌గౌడ్, నీలకంఠం రాములు, బూడిద సురేష్, కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, మైల సత్తయ్య, ఆకుల రఘుమయ్య, గిరి విష్ణు, అబ్బయ్య, జంగయ్య, వెంకటయ్య, శీను, మల్లేష్, నరసింహ, యాదయ్య, ముత్యాలు, అమృత, ఊరు పక్క ఐద్రి, వెంకటేష్, సిఐటియు అనుబంధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : మే డే సందర్భంగా సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ హాస్పిటల్లో టిఎన్టియుసి వైద్య ఉద్యోగుల సంఘము ఆధ్వర్యంలో మే డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నల్గొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేటర్ యల్వి యాదవ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో వైద్య ఉద్యోగుల సంఘము గౌరవ అధ్యక్షులు ఎం ఎ రఫీక్, అధ్యక్షులు కిషోర్ కుమార్, బొప్పని రమేష్, నాయకులు కూరెళ్ళ విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, వీర్ల పరమేష్, తోటకూర రవి, నీలకంఠం తదితరులు



దేవరకొండ

పాల్గొన్నారు.

దేవరకొండ : కార్మికుల పని గంటల తగ్గింపును కోరుతూ జరిగిన పోరాటంలో మరణించిన అమరవీరుల ఆశయాలను సాధిద్దామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య పిలుపునిచ్చారు. అమరుల స్మారకంగా జరిగే మేడే వేడుకలో భాగంగా సోమవారం దేవరకొండపట్టణ కేంద్రంలో సీఐటీయు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి మేడే జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజిలి లింగయ్య, నల్లా శ్రీను, నల్లా శ్రీను,బుడిగ వెంకటేష్,సైదులు,పొట్ట తరమ్మ,అనకూరి మల్లమ్మ, సుగుణమ్మ, శారద, శ్రావణి, వెంకటమ్మ, యశోద, జగయ్య, శేఖర్,రాము,జబ్బార్, సర్వర్, సాయిలు, బోరేయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో 137 వ మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పడమటి పల్లి గ్రామంలో పల్లా కిష్టారెడ్డి భవనంలో పార్టీ జెండాను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి ఆవిష్కరించారు. .పాత్ర వత్ తండా, దేవరకొండ పట్టణంలోని పాత బస్తీలో గాంధీనగర్ లో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్ ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి ,సర్పంచ్ కిన్నెర యాదయ్య ,దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు పిజే గ్రేస్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం వద్ద మండల కార్యదర్శి ఆలమోని మల్లయ్య, ఆర్టీసీ డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు హరి, హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఐబి వద్ద నీల వెంకటయ్య, స్థానిక మార్కెటు యాడ్ సివిల్ సప్లై హమాలి సంఘం నాయకులు సమ్మడం వెంకన్న, స్థానిక పల్ల పర్వత రెడ్డి భవనం సిపిఐ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు .కార్యక్రమంలో కేశవరెడ్డి, వెంకట్ రాములు, సుదర్శన్ రెడ్డి, వలమల్ల ఆంజనేయులు ,యాదయ్య, ఎండి మైనుద్దీన్ ,తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మేడే సందర్భంగా సిపిఎం పార్టీ జెండాను గట్టుప్పల మండల కార్యదర్శి మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పని గంటల పోరాటంలో చికాగో నగరంలో జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల రక్తంతో తడిసిన ఈ ఎర్రజెండా ఈనాటి పాలకులు కార్మిక వ్యతిరేక చట్టాలు,విధానాలు తెచ్చి కార్మికుల శ్రమదోపిడికి ముహూర్తాలు పెడుతున్నారు,కార్మికులందరూ ఐకమత్యం తో పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి రబ్బాని,కర్నాటి తుకారం,కక్కునూరు నగేష్, చెన్నయ్య, మహేందర్, గాలయ్య, విశ్వనాథ చారి, పెదగాని నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో..


కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు యావత్ కార్మిక లోకం బుద్ధి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా సమితి సభ్యులు నలపరాజు రామలింగయ్య, సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ లు అన్నారు. మే డే దినోత్సవం పురస్కరించుకొని చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం వద్ద వారు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, వెంకటేశ్వర్లు, సిహెచ్ ఉషయ్య, ఐ టి యు సి మండల అధ్యక్షుడు దోటి వెంకన్న, తిప్పర్తి రామలు, బండమీది వెంకన్న,దోటి యాదయ్య, ఆటో,భవనా నిర్మాణ, సివిల్ సప్లైయి వివిధ రంగాల ఏఐటియుసి నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

చింతపల్లి : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని సీపీఐ(ఎం), సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రం,లోని కుర్మపల్లిలో ఘనంగా మే డే ఉత్సవాలను నిర్వహించారు. అంతరం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు మాట్లాడారు. మాల్ గోడకొండ్ల గ్రామం తో పాటు తదితర గ్రామాల్లో అరుణ పథకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శులు ఆరెకంటి రాధాకృష్ణ, వల్లపు లక్ష్మయ్య, ఏఐటీయుసి నాయకులు వెంకటేశ్వర్లు, శేఖరా చారి, మహిళా సమాఖ్య నాయకురాలు కొలుకులపల్లి రాధిక, గుండ్లపల్లి ఇద్ది రాములు, వింజమూరు నరసింహ, ఎల్లయ్య, జితేంద్ర, శంకర్, భాస్కర్, శ్రీకాంత్, రామకృష్ణ, సైదులు, పరుశురాం, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

మేం ఎం పాపం చేశాం సర్..

- నియామకమైన పోస్టులోనే రిటైర్డ్..!
- బంజారా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దశరత్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మేం ఎం పాపం చేశాం.. నియామకం అయినా పోస్టులోనే రిటైర్ అవుతున్నామని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్ అన్నారు. సోమవారం మిర్యాలగూడలో విలేకర్లతో మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదోన్నతులు లేకపోవడంతో నియమించబడిన పోస్టుల్లో అనేక మంది రిటైర్ అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటువంటి అర్హత పరీక్షలు లేకుండా నియామకం అయినా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ సంతకం చేసిన ముఖ్యమంత్రి ఉపాధ్యాయుల పట్ల చిన్న చూపు చూస్తున్నారన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ చేయడానికి మేం వ్యతిరేకం కాదని అడ్ హక్ పద్ధతిలో పదోన్నతులకు చర్యలు తీసుకోవాలని సూచించారు. 1989, 1995 డిఎస్సీ ద్వారా నియామకం అయినా వారికి ఇప్పటి వరకు ఒక్క ప్రమోషన్ కూడా రాలేదని అన్నారు. దాదావు 30 సంవత్సరాలకుపైగా నియామకం అయినా పోస్టుల్లో ప్రమోషన్ లేకుండా పని చేస్తూ రిటైర్ అయ్యే ఉపాధ్యాయులు వున్నారని వారి పట్ల ముఖ్యమంత్రి దయ చూపాలని కోరారు. తక్షణమే నిర్ణయం తీసుకొని పదోన్నతి కల్పించాలని కోరారు. విలేకర్ల సమావేశంలో కొట్య నాయక్, సైదా నాయక్, మక్త నాయక్, గోపీ నాయక్, లాలు నాయక్ శ్రీను నాయక్, జామ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు

- జీరో దిగుమతి ఉండకుండా చూడాలి
- కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైతులను ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. సోమవారం మండలంలోని అవంతిపురం వ్యవసాయ మార్కెట్, వెంకటాద్రిపాలెం ఐ.కె.పి కేంద్రాన్ని సందర్శించి కొనుగోలుపై ఆరా తీశారు. సరోజ, వెంకటేశ్వర, వెంకటరమణ రైస్ మిల్లులను తనిఖీ చేశారు. ఇప్పటివరకు జీరో దిగుమతి ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎంఆర్ కేటాయించిన రైస్ మిల్లులు అన్ని తప్పనిసరిగా ధాన్యం దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. జీరో దిగుమతి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎగుమతి చేయడం మిల్లర్లు దిగుమతి చేసుకోవడంలో రైతులను ఇబ్బందులు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా లేదని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వ ఉండడం వల్ల అకాల వర్షాలకు తడిసి మొలకెత్తి నష్టపోయే అవకాశం ఉందని అలా జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీరియల్ ప్రకారం ఏ రోజుకు ఆరోజు ధాన్యం ఎగుమతి చేయాలని, దానికి అవసరమైన లారీలను అలాట్ చేయాలని ఆదేశించారు. లారీల కాంట్రాక్టర్లతో మాట్లాడి లారీలను అందుబాటులో ఉంచాలని సూచించారు. మిల్లర్లు ధాన్యం దిగుమతి చేయడంలో నిర్లక్ష్యం చేయొద్దని కోరారు. ఉన్నత అధికారుల సూచన మేరకు ప్రతిరోజు ధాన్యం దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. కొనుగోలును వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం నాగేశ్వరరావు, ఎంపీఏ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ అనిల్ కుమార్, సివిల్ సప్లై డిటి రామకృష్ణారెడ్డి, ఆర్ఐ సురేందర్ సింగ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎలిమినేటిఉమ్మడి మాధవరెడ్డి జయంతి

నవతెలంగాణ - భువనగిరి

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు తెలంగాణ ముద్దుబిడ్డ ఎలిమినేటి మాధవరెడ్డి 74జయంతి కార్యక్రమంలో పాల్గొని వారి ఆశయాలను సాధిస్తామని మాజీ శాసన మండలి సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భువనగిరికి ఏరియా హాస్పిటల్ మహిళా జూనియర్ కళాశాల, ఇండోర్ స్టేడియం డిగ్రీ కళాశాల పెద్ద పెద్ద వాటర్ ట్యాంకులను భువనగిరి ప్రజలకు అందించినారు కృష్ణాజిల్లాలని అందించిన ఘనత స్వర్గీయ మాధవ రెడ్డి గకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్చైర్మెన్ఎడ్ల రాజేందర్ రెడ్డి , ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి మున్సిపల్ వైస్ చైర్మెంచింతల కృష్ణయ్య, జడ్పిటిసి సభ్యులు సుబ్బూరి బీరు మల్లయ్య మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డీ, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ కిరణ్ కుమార్ పగిడిమర్రి వీరేశం, రచ్చ శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్స్ తాడూరు బిక్షపతి, కుక్కదువ పద్మ నాయకులు డొప్ప వెంకటేష్ బచ్చు వెంకటేష్ , పాల్గొన్నారు వడపర్తి వద్ద మాధవరెడ్డి ఘాటుకు వెళ్లి నివాళులర్పించారు.

రెండో విడత గొర్రెల పంపిణీ లబ్దిదారులకు అవగాహన

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల రెండవ విడత గొర్రెల పంపిణీ లబ్ధిదారులకు సోమవారం పట్టణకేంద్రంలో పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలోఅవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పిటిసి బీరు మల్లయ్య , గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పాక జహంగీర్, చందుపట్ల సర్పంచ్ చిన్నం పాండు, కళ్యాణి గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం చందుపట్ల అధ్యక్షులు చిన్నం బాలేశ్వర్, ఉపాధ్యక్షులు మంగ సిద్ధులు, కార్యదర్శి కంకల నరేష్ ,డైరెక్టర్లు చిన్నం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రం పరిశీలన

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలం నందనం గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఐకేపీ సెంటర్ ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నరసింహ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐకేపీ సెంటర్లలో ధాన్యం కొనుగోలే కాకా రైతంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,తక్షణమే రైతన్న ఇబ్బందులు తొలగించాలన్నారు. ఐకేపీ కేంద్రాల్లో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి వ్యవసాయ అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు. ఏ షరతులు లేకుండా ఏ గ్రేడ్ కింద వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి జిట్టాఅంజిరెడ్డి, ,ఆ పార్టీ గ్రామ శాఖ నాయకులు భూపాల్ రెడ్డి ,కొల్లూరు సిద్ధిరాజ్ , ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వట్టిపల్లి శివకుమార్ , శ్రీకాంత్, దానయ్య, కృష్ణ ,ముత్యం ప్రకాష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ట్రెజరీ లో ఉన్న చెక్కులపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని వినతి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

ట్రెజరీ లో ఉన్న చెక్కులు పై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో కలెక్టర్ పమేలసత్పత్తి కి వినతి పత్రం అందజేసిన పెద్ద కందుకూరు సర్పంచ్ బీమా గాని రాములు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం గత నాలుగు సంవత్సరాల నుండి పల్లె ప్రగతి పనులు, పల్లె ప్రకృతి వనం, నర్సరీ పనులు, పారిశుధ్య పనులు, వీధిలైట్ల పనులు, అంతర్గత మురికి కాలువల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, మంచినీటి సరఫరా, పైప్ లైన్లు, మోటార్ కొనుగోలు, మోటారు రిపేర్లు, వాటర్ లైన్ వేయుట పనులు జరిగినవి, ఎంబి ప్రకారం బిల్లులు అయినవి, చెక్కులను ట్రెజరీ ఆఫీసులో ఫ్రీజింగ్ లో ఉంచడం వలన డబ్బులు రావడం లేదు, వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి, డబ్బులు రిలీజ్ చేయాలని కోరమన్నారు.

6న మంత్రి సత్యవతి రాథోడ్ రాక

నవ తెలంగాణ -ఆలేరుటౌన్

ఈనెల 6న 11 కోట్ల 20 లక్షల రూపాయలతో నియోజకవర్గంలోని బొమ్మలరామారం, తుర్కపల్లి మండలంలోని (9 రోడ్లు) పలు తండాల కు బీటి రోడ్ల పనుల ప్రారంభానికి రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు ఆలేరు శాసన సభ్యురాలు రాష్ట్ర ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు గురించి వివరిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, ఆయా మండలాల వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

3న గొర్ల పెంపకం దార్లకు అవగాహనాసదస్సు

నవ తెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఈనెల 3న గొర్రెల పెంపకదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 75 శాతం గొర్రెల సబ్సిడీ పథకము లబ్ధిదారులకు, ఆలేరు, బాదురుపేట రోడ్లో గౌడ సంఘం ఫంక్షన్ హాల్ లో గొర్రెల పంపిణీకి అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్లు గొర్ల పెంపకం దారుల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు సోమవారంఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు సభ్యులందరు సమావేశమునకు హాజరు కాగలరని కోరారు .

కేసీఆర్ కుటుంబం వెలిగిపోతే.. తెలంగాణ సమాజం వెలిగినట్టేనా

- తెలంగాణ పునర్నిర్మాణం అంటే ఫామ్ హౌస్ ల నిర్మాణమేనా
- సీఎల్పీనేత బట్టి విక్రమార్క

నవతెలంగాణ- ఆలేరురూరల్



తెలంగాణ సంపదను దోపిడి చేసిన సీఎం కేసీఆర్ కుటుంబం రాష్ట్రంలో వెలిగిపోతే తెలంగాణ సమాజం ఎట్లా వెలిగినట్టువుతుందని ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్ చౌదరి సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. సోమవారం ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామ శివారులో రాజనగరం లో పాదయాత్ర శిబిరం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరితో కలిసి మాట్లాడారు. బిఆర్ఎస్ పరిపాలనలో ప్రజలు తిండి లేక, ఇండ్లు లేక, పింఛన్లు రాక, కొలువులు లేక అనేక సమస్యలతో అల్లాడిపోతుంటే మైసూర్ ప్యాలెస్ తరహాలో సెక్రటేరియట్ కట్టించామని ఇది తెలంగాణకు తల మాణికమని, తెలంగాణ వెలిగిపోతుందని సీఎం కేసీఆర్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపకుండా తెలంగాణ వెలిగిపోతుందని అనడం సరికాదని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కెసిఆర్ కుటుంబం, బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దలు మాత్రమే ఈ రాష్ట్రంలో వెలిగిపోతున్నారని విమర్శించారు. బాంచన్ కాల్మొక్త, భూమిపై హక్కు లేనటువంటి నిజాం పాలనలో ప్రజలను దోపిడీ చేసి అత్యంత ధనవంతుడుగా ఎదిగిన నిజాం రాజు ఆనాడు ప్రజలు అహంకారాలతో అలమటిస్తున్న రాజభవనాలు కట్టించుకున్నాడని ఇప్పుడు కేసీఆర్ కూడా అదే చేస్తున్నాడని మండిపడ్డారు. ప్రగతిశీల భావంతో కలిగిన సామాజిక తెలంగాణ కావాలని తెచ్చుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నయా ఫ్యూడల్ సాంప్రదాయాన్ని తీసుకువస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ తో పాటు ఆయన ఎమ్మెల్యేలు సైతం వందల ఎకరాలు కూడగట్టి ఫామ్ హౌస్ ల పేరిట గడీలు నిర్మిస్తున్నారని అన్నారు. తెలంగాణ తెచ్చుకుంటే కాలు అడ్డం పెట్టుకొని సాగు నీళ్ల పొలాలకు మళ్లించవచ్చని చెప్పిన కేసీఆర్ అధికారంలోకి వచ్చే దశాబ్ద కాలమవుతున్న కాలువలకు కాలు అడ్డుపెట్టడానికి లేవడం లేదా? సమయం దొరకడం లేదా! ఎందుకింత నిర్లక్ష్యమని మండిపడ్డారు. తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి దిగువకు సాగునీరు వచ్చే విధంగా కాంగ్రెస్ హయాంలో డిజైన్ చేయగా అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలేరు నియోజకవర్గానికి నీళ్లు రాకుండా చేయడం దుర్మార్గమైన ఆలోచనని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంగా ఆలేరు నియోజకవర్గంలో వేల ఎకరాల్లో సాగునీరు అందకుండా రైతులు పంట నష్టపోయే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు.సామాజిక పరిస్థితులకు అనుగుణంగా కాంగ్రెస్ నాయకులు ఆలోచనలు భిన్నంగా ఉంటాయే తప్ప భేదాభిప్రాయాలుగా ఉండయని, కాంగ్రెస్ నాయకుల మధ్యన భిన్నాభిప్రాయాలు తప్ప భేదాభిప్రాయాలు లేవని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ మాజీ ఎమ్మెల్యే కుడుదుల నాగేష్ మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టం విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మేడే వేడుకలు

నవతెలంగాణ- వలిగొండరూరల్

నర్సాపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 137 మేడే దినోత్సవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు సిపిఐ శాఖ కార్యదర్శి నార్కట్పల్లి మత్స్యగిరి జండా ఆవిష్కరించారు. అనంతరం ఏఐటీయూసీ,హమాలీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. హమాలీ సంఘం అధ్యక్షులు నరాల చంద్రయ్య జండా ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజివీరస్వామి , ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి కట్ల యాదగిరి, దుప్పల్లి మాజీ సర్పంచ్ బందల స్వామిదాస్, ఏవైఎఫ్ మండల అధ్యక్షులు ఎర్ర కిరణ్, రాపోల్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణంలో పలు వార్డులలో జండా ఆవిష్కరించడం జరిగింది విద్యానగర్లో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ జండా ఆవిష్కరించారు. శ్రమ దోపిడి అరాచకులకు వ్యతిరేకంగా శ్రామికులు తిరగబడిన రోజే మేడే అని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ పట్టణ కార్యవర్గ సభ్యులు గద్దె నరసింహ, గంధ మల్ల మాతయ్య, బర్ల వెంకటేష్, వనం రాజు, కొండం నాగభూషణం పట్టణ నాయకులు బందెలు ఎల్లయ్యవల్దాస్ అంజయ్య దండగిరి చింతల శివ కల్లూరు నాగమణి , కోటగిరి వీరబ్రహ్మం, చింతల సత్యనారాయణ, బూస కృష్ణ దండు పద్మారావు ఆడెపు యాదగిరి నాశ బోయిన కృష్ణ, పాలడుగు రవి, వనం యాదగిరిదండు, హేమలత, ఆరేవిజయ్, అజయ్ సింగ్ పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు పూర్తి చేయాలని వినతి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

485 కిలోమీటర్ల బిటి రోడ్డు పనులు పూర్తి చేయించగలరని కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో సోమవారం కలెక్టర్ పమేలా సత్పతి కి వినతి పత్రం అందజేశారు. యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేట నుండి కాచారం అప్రోచ్ రోడ్డు కుమ్మరిగూడెం బాహుపేట తాళ్ల గూడెం పెద్ద కందుకూరు గ్రామాలను కలుపుతూ పోయే బీటీ రోడ్డు 2021 సంవత్సరంలో మంజూరు అయినది, అట్టి రోడ్డును 2021 సంవత్సరంలో శంకుస్థాపన చేసినారు, కాంట్రాక్టు పట్టిన ఆర్ అన్ కన్స్ట్రక్షన్స్ హైదరాబాద్ వారు ఇప్పటివరకు రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా పనులు మొదలు పెట్టలేదు, అట్టి పనులను తమరు పరిశీలించి , సదరు కాంట్రాక్టర్ ద్వారా పూర్తి చేయించగలరని కోరుతున్నాము. ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు, స్కూల్ పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. స్కూల్ పిల్లలు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారు. మూడు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు పూర్తి చేయుట అత్యవసరంగా భావించి, పాఠశాలలు తెరవక ముందే పూర్తి చేయించగలరని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, సర్పంచులు భీమ గాని రాములు, కుండే పద్మ, భాస్కర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన ప్రభుత్వ విప్ సునీత

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

ఆలేరు మున్సిపాలిటీ మూడో వార్డుకు చెందిన యాట శివ సోదరుడు యాట శ్రీకాంత్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడగా సోమవారం పట్టణంలోని ఆయన నివాసం వద్ద ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స కోసం తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, ఆలేరు మార్కెట్ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, బింగి రవి, వార్డు అధ్యక్షులు శంకరయ్య, గవ్వల నరసింహులు,బెదరకోట దుర్గేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన గొంగిడి దంపతులు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ పరిధిలోని రఘునాథపురం రోడ్డు ఎస్ కన్వెన్షన్ లో 10 వార్డు అధ్యక్షుడుకోనపురం నాగరాజు కూతుర్ల సారీ ఫంక్షన్ కి ప్రభుత్వ విప్ %డ% ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి దంపతులు చిన్నారులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బి ర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, పురపాలక సంఘం వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ, పాల్గొన్నారు.

ఉత్తమ శ్రామిక శక్తి అవార్డుల అందజేత

నవ తెలంగాణ -ఆలేరుటౌన్

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే పురస్కరించుకొని హైదరాబాద్ గాంధీభవన్లో ఐఎన్టీయూసీ యూనియన్ సభ అధ్యక్షులు ప్రకాష్, హాయ్ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగాం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 36 మంది కార్మికులకు , ఎఐసిసి సెక్రెటరీ రోహిత్ చౌదరి, ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షులు హనుమంతరావు చేతుల మీదుగా శ్రామిక శక్తి అవార్డులను అందజేశారు. శాలువా మెమెంటోళ్ళతో సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, నిరంజన్ ప్రధాన కార్యదర్శిలు ఆర్ డి చంద్రశేఖర్, భాస్కర్ రెడ్డి కార్యదర్శి నరసింహ రావు హాజరయ్యారు ఇంద్ర భవన్ లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా యూనియన్ సభ అధ్యక్షులు ప్రకాష్ గౌడ్ జనగాం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు హనుమంతరావు చేతుల మీదగా 36 మంది ఉత్తమ శ్రామిక శక్తి అవార్డు లను అందజేశారు.



పీపుల్స్ మార్చ్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ - భువనగిరి

సిఎల్పి నాయకులు భట్టి విక్రమార్కా చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఈ నెల 3న భువనగిరి నియేజకవర్గంలోకి రాబోతున్న సందర్భంగా సోమవారం భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లా లో ముఖ్య నాయకులతో డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమావేశం అయి పీపుల్స్ మార్చ్ ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ,పిసిసి మెంబర్ తంగెల్లపల్లి రవికుమార్ , మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్ ,పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ,వలిగోండ యంపిపి నూతి రమేష్ రాజు,బీబినగర్ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, వలిగోండ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి సర్పంచ్లు,యంపిటిసిలు పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే ఎగుమతి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఐకెపి కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే ఎగుమతి చేయాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, రాష్ట్ర నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని తుంగపాడు గ్రామపంచాయతీ ఐకెపి సెంటర్‌లో ధాన్యం రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజులుగా ఐకెపి సెంటర్లలో ధాన్యం తీసుకొని వచ్చిన రైతులు పడి కాపులు కాస్తున్న కాంటాలు వేయలేదని తెలిపారు. లారీలను హమాలీలను కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సరైన బస్తాలు లేక కాంటాలు వేయలేకపోతున్నారన్నారు. వర్షం వస్తే తార్పాల్ ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. గత మూడు రోజులుగా ఉరుములు మెరుపులతో వేగంగా వర్షాలు కురుస్తుంటే రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. వర్షం వల్ల ధాన్యం తడిసి మొలకలు ఎత్తిన పరిస్థితి ఉందని, మొలకెత్తిన ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధరతో వెంటనే కొనుగోలు చేయాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున హైవే దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కంచుగట్ల లింగయ్య యాదవ్, తలకొప్పుల సైదులు, మచ్చ వెంకన్న, ఎంపీటీసీ బలరాం నాయక్, బెడదూరి వెంకట్ రెడ్డి, మహ్మద్ గౌస్, పొగం కరుణాకర్‌రెడ్డి, బంటు రామచంద్ర, నక్కా నగేష్, రెమిడీల శ్రీనివాస్, మచ్చ అంజి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా పూల వెంకటయ్య

నవతెలంగాణ-నాంపల్లి

బీజేపీ నాంపల్లి మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన పూల వెంకటయ్య ను నియమిస్తూ బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూల వెంకటయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తన నియామకానికి సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

నవతెలంగాణ-చింతపల్లి

ప్రతి ఒక్క కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని బీఆర్ఎస్ చింతపల్లి మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం చింతపల్లి మండలం కిష్టరాయినపల్లి గ్రామంలో కాంగ్రెస్ చెందిన పోలె ముత్యయ్య,ఏర్పుల హరికృష్ణ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు ఆయన గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దొంతం కొండల్‌రెడ్డి, బాలగోని శ్రీను, ఎటెల్లి కృష్ణయ్య, ఎర్పుల యల్లయ్య, చిత్రపు పెద్దయ్య, మిడిదొడ్డి యాదగిరి, వీరమల్ల నరేందర్, మోరా శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మత్స్యశాఖ అధికారికి సన్మానం

నవతెలంగాణ-నల్గొండ రూరల్

జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకయ్యను గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు మోనాస ప్రసన్నకుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్య శాఖాధికారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమములో గౌరవ సలహాదారులు సింగం వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి మంగిలిపల్లి కిషన్, కార్యదర్శి వడ్డెబోయిన వెంకటరామకృష్ణ, కోశాధికారి సింగం దుర్గయ్య, ప్రచార కార్యదర్శి మునస వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు కుటుంబ సంక్షేమ నిధి ప్రారంభోత్సవం

నవతెలంగాణ-నల్లగొండ

ఈనెల 2న నల్లగొండ జిల్లా కేంద్రంలో అఖిలభారత ఉద్యమ నాయకులు, యూటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అమరజీవి దాచూరి రాంరెడ్డి స్మారకోపన్యాసం, రాష్ట్ర కమిటీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న కుటుంబ సంక్షేమ నిధి ప్రారంభోత్సవం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం సోమవారం ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రధాన వక్తగా వి. బాలసుబ్రమణ్యం, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు చావ రవి, కే జంగయ్య , ఇతర రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, అన్ని జిల్లాల ఆఫీస్ బేరర్స్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి టీఎస్ యూటీఎఫ్ జిల్లా, మండల బాధ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై పోలీస్ ఆడిటోరియంలో ప్రారంభమయ్యే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

అనుమతులను రద్దు చేయాలని ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ మండలం నర్సింగ్ బట్ల గ్రామంలో శ్రీ గాయత్రి మైనింగ్ బ్లాక్ గ్రానైట్ కంపెనీ అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సింగ్ బట్ల, కూతురుగూడెం నారబోయిన గూడెం, గూడపూర్ గ్రామాలకు చెందిన రైతులు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కంపెనీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం వార్డు సభ్యులకు, ఎంపిటిసీకి సమాచారం ఇవ్వకుండా గ్రామ ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా శ్రీ గాయత్రీ మైనింగ్ బ్లాక్ గ్రానైట్ కంపెనీకి రహస్యంగా నివేదిక ఇచ్చిందని గ్రామస్తులు ఆరోపించారు. ఈ మైనింగ్ కంపెనీ ఏర్పాటు వలన నర్సింగ్ బట్ల గ్రామంతో పాటు కూతురు గూడెం, నారబోయిన గూడెం,గూడపూర్ గ్రామాల ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి మాట్లాడారు. శ్రీ గాయత్రీ మైనింగ్ కంపెనీ ఏర్పాటును నర్సింగ్ బట్లతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలంతా వ్యతిరేకిస్తున్నందున ప్రభుత్వం వెంటనే అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎంపీటీసీ జాకీర్ తాజుద్దీన్, ముక్కమాల యాదయ్య, మాధగోని సత్తయ్య, చామకూరి మహేష్, నారబోయిన నరసింహ, కాసాని లింగస్వామి, ముక్కమాల శేఖర్, తిరుమల సత్యనారాయణ, తిరుమల రాము,ప్రవీణ్ ,చామకూరి అశోక్, ఓర్సు శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల గోస వినండి

● కార్మికుల ధర్నా...

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలంలోని అవంతిపురంలో మిషన్ భగీరథ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. మిషన్ భగీరథ కార్మికులకు గత ఐదు నెలల నుంచి జీతభత్యాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్న జీవిపిఆర్ కంపెనీ, డిపార్ట్మెంట్. కార్మికులు జీతాలు అడిగితే మీకు డ్యూటీ నుంచి తీసివేస్తాము అన్ని భయ ప్రాంతాలకు గురిచేస్తున్నారు. జీతాలు ఇచ్చినప్పుడే తీసుకోవాలి లేదు అంటే డ్యూటీ నుంచి వెళ్ళిపోండి. అని బెదిరిస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తంచేశారు. 2018 లో (మిషన్ భగీరథ) కాంట్రాక్ట్ కింద జాయిన్ చేయించుకున్నారు స్టార్టింగ్ లో 15000 జీతాలు ఇచ్చేవారు, జీతాలు పెంచాలి కానీ ఈ కంపెనీ తగ్గించుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు ఇస్తున్న జీతాలు 10,478 రూపాయలు ఈఎస్ఐ, పిఎఫ్ లేదు ఐడి కార్డు లేదు గతంలో కార్మికుల ఇద్దరు చనిపోయారు. వారికి డిపార్ట్మెంట్ అండ్ కంపెనీ తరపున ఎటువంటి నష్టపరిహారం అందించలేదు. కార్మికుల సమస్యలు గుర్తించి, ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికుల యూనియన్ అధ్యక్షులు ధనావత్ వేణు నాయక్, రవి నాయక్, నరేష్, వెంకటేశ్వర్లు, కిషన్, వల్ల రాజు, వెంకట్ పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి

సీపీఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షంరెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికై సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం చేపట్టిన పాదయాత్ర ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షంరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 5వ తేదీన చండూరు మండల కేంద్రంలో ముగింపు బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బూడిద సురేష్, రాష్ట్ర నాయకులు ఎరుకల నిరంజన్ గౌడ్, ఆకుల రఘుమయ్య, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సదరం స్లాట్ బుకింగ్ షెడ్యూల్

నవతెలంగాణ-మర్రిగూడ

సదరం ధ్రువీకరణ పొందగోరు దివ్యాంగుల సౌకర్యార్థం ముందస్తు మీసేవ సదరం స్లాట్ బుకింగ్‌కు గాను ఈ నెల 5వ తేదీన ఉదయం 11 గంటలకు మే నెల క్యాంప్ షెడ్యూల్ విడుదల చేయబడుతుందని ఎంపీడీవో జె. వెంకటేశ్వర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మీ సేవ కేంద్రాలలో ముందస్తు స్లాట్ బుకింగ్ చేసుకున్నవారు, మీ సేవ రసీదులో తెలుపబడిన తేదీల ప్రకారం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షలకు హాజరు కాగలరని కోరారు.



ఎమ్మెల్యే కార్యాలయంను ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేసిన ఎమ్మెల్యే కార్యాలయంను సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మంత్రి జగదీశ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి తొలి సంతకం కళ్యాణ లక్ష్మి చెక్కులపై చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బండ పురుషోత్తంరెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఏడ్ సెట్ దరఖాస్తు గడువు 6 వరకు పొడిగింపు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఏడ్ సెట్ దరఖాస్తు గడువు ఈనెల 6 వరకు పొడిగిస్తున్నట్లు ఎడ్ సెట్ 2023 చైర్మన్ ఆచార్య చొల్లేటి గోపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకుని ఆన్లైన్ దరఖాస్తులు మే 6వ తారీకులోగా సమర్పించాలని కోరారు. డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులు సైతం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. తక్కువ పరీక్ష కేంద్రాలు ఉన్న దృష్ట్యా అభ్యర్థులు సకాలంలో దరఖాస్తు చేసుకున్న ఎడల సమీప పరీక్షా కేంద్రాలు కేటాయించే అవకాశం ఉందని తెలియజేశారు.

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితోనే రైతులకు ఇబ్బందులు

నవతెలంగాణ-నకిరేకల్

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితోనే అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని నోముల, పాలెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. మార్చ్ మొదటి వారం నుండి రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తున్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిన ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. నాటి నిర్లక్ష్య ఫలితంగానే నేడు ధాన్యం తడిసిపోతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని నియమ నిబంధనలు లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎంపీటీసీ సామ మల్లమ్మ, కాంగ్రెస్ జిల్లా నాయకులు సామ రవీందర్ రెడ్డి, నాయకులు భాదిని సోమయ్య, కనుకుల సంతోష్ రెడ్డి, యానాల ఇంద్రారెడ్డి, ఆలగడప నాగరాజు, సామ రాజు, యాస మహేష్ రెడ్డి, సామ వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఎలక్ట్రీషన్ నూతన కార్యవర్గానికి సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ప్రైవేటు ఎలక్ట్రీషన్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండ శేఖర్, ఉపాధ్యక్షుడిగా కర్నాటి నగేష్, ప్రధాన కార్యదర్శిగా గాదె మహేష్ ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిశారు ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాదా ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడొద్దు : డీఎస్ఓ

నవతెలంగాణ-నకిరేకల్

అకాల వర్షాలతో తడిసిన ధాన్యం చూసి రైతులు అధైర్య పడొద్దని డిఎస్ఓ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చీమల గడ్డ చందుపట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలని డీఎస్ఓ సందర్శించారు. ఈ సందర్భంగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్స్ కు తరలించాలని పిఎసిఎస్ చైర్మన్ మల్ రెడ్డి మహేందర్ రెడ్డి కి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్, ఎంపిటిసి ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న, వ్యవసాయ శాఖ ఏవో మల్లేష్ , ఏపిఎం ప్రభాకర్, డిటిసిఎస్ జ్యోతి, ఆర్ ఐ ప్రవీణ్ కుమార్, ఏఈఓ నాగరాజు, పిఎసిఎస్ సీఈవో జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో సెయింట్ జోసఫ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభా

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఈనెల 25 నుంచి 28 వరకు ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ పోటీలలో సెయింట్ జోసఫ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బాలికల విభాగంలో జె. సుష్మవి రాజ్,ఎం.డి. సభా నూర్ బంగారు పతకం మరియు బాలుర విభాగంలో పి.నాగరాజు రజిత పతకం సాధించారు. వీరిని సెయింట్ జోసఫ్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుందరి, నల్లగొండ జిల్లా నెట్ బాల్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, సెక్రటరీ జె. కిరణ్ కుమార్ అభినందించారు.

ఘనంగా మేడే సంబరాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మే డే సందర్భంగా మిర్యాలగూడ ఎరుపెక్కింది. పట్టణంలోని సాగర్ రోడ్డు, ఖమ్మం, నల్లగొండ రోడ్డు వెంట ఎర్రని తోరణాలతో అలంకరించారు. ప్రధాన రోడ్డు వెంట డివైడర్లలో ఉన్న హైమాట్స్ లైట్లకు ఎర్రజెండాలు కట్టారు. పట్టణంలోని పలు ప్రధాన కూడలలో సీఐటీయూ దిమ్మెలకు ఎర్ర రంగులు, తోరణలతో అలంకరించారు. పట్టణం మొత్తం ఎరుపుయంగా మారింది. అన్ని రంగాలలో పనిచేసే కార్మికులు, హమాలీలు, వ్యవసాయ కూలీలు ఎర్ర చొక్కాలు ధరించి జెండా ఆవిష్కరణలో పాలుపంచుకున్నారు. బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వందల మంది పెయింటింగ్ కార్మికులు పట్టణంలో భారీ ప్రదర్శన చేశారు. పెయింటింగ్ వర్కర్స్ అడ్డవద్ద సీఐటీయూ రాష్ట్ర నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం, ఆయిల్ మిల్ హమాలీ వర్కర్స్, ఫర్టిలైజర్ హమాలి వర్కర్స్ యూనియన్, ఆల్ షాప్స వర్కర్స్ యూనియన్, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్, సామిల్ వర్కర్స్ యూనియన్, ప్రయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్, అంగన్వాడి హెల్పర్స్ వర్కర్స్ యూనియన్, వీవోఏల సంఘం, ఎన్ఎస్పీ వర్కర్స్ యూనియన్, ట్రాన్స్పోర్ట్ రంగం వర్కర్స్ యూనియన్ ఆయా రంగాలలో పనిచేసే కార్మికులు మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ రెడ్డీస్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన మేడే ఉత్సవాలు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ ఉత్సవాల్లో అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిడమనూరు : ప్రపంచ కార్మిక దినోత్సవం.137 వ మేడేను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రైస్ మిల్ డ్రైవర్స్, భవన నిర్మాణ కార్మికులు మార్కెట్ హమాలి గోదాం హమాలి గ్రామపంచాయతీ కార్మికులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ లు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, సీనియర్ నాయకులు కత్తి లింగారెడ్డి, కోమండ్ల గురవయ్య, కోదండ చరణ్ రాజ్, ఆకారపు నరేష్,వింజమురి శివ, కుంచెం శేఖర్, మలికంటి చంద్రశేఖర్, పాలోజు సుదర్శన్, చంద్రయ్య, గుత్తా శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల కేశవులు, తోటపల్లి బాల నారాయణ, వెంకటమ్మ, వింజమూరి రామచంద్రయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ రూరల్ : నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్‌లో గల ఏడో వార్డుల చైతన్య నగర్లో మార గోని నగేష్ మే డే సందర్భంగా జండా ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు దండంపెల్లి సత్తయ్య, శాఖ సభ్యులు చింతల శోభన్, వెంకటయ్య, ఉంగరాల సైదులు, లక్ష్మయ్య, ఎన్నయ్య , మారవ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని కట్టంగూర్ ఎదులూరు మునుకుంట్ల ఐటిపాముల గ్రామాలలో సిఐటియు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, కక్కిరేణి రామస్వామి,ఇటికల సురేందర్, ఉట్కూరు యాదయ్య జాల రమేష్,దుప్పెల్లి నాగయ్య దండేంపల్లి శ్రీను, గుడుగుంట్ల రామక్రిష్ణ, నాగులపాటి మల్లేష్,ఉట్కూరు శ్రీను, కన్నె బోయిన సైదులు, చిలుముల రామస్వామి,కొండా శ్రీదేవి,గుండు శ్రీను,ముస్కు రవీందర్ పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండల పరిధిలోని గజాలపురం గ్రామం విశాఖ ఇండస్త్రి ఆవరణలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ కుమార్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్‌తో కలిసి బీఆర్ఎస్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి సలహాదారుడు పోకల శ్రీవిద్యారాజు,మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బహునూతుల నరేందర్, మాజీ ఎంపీపి దూళిపాల రామచంద్రయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శేఖర్, మాజీ పాక్స్ చేర్మెన్ గుండెబోయిన కోటేష్, గుండెబోయిన వెంకటేశ్వర్లు, వేములపల్లి పాక్స్ చైర్మన్ జెరరిపోతుల రాములు గౌడ్ ,స్థానిక సర్పంచులు అబంగాపురం సర్పంచ్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు సోమవారం మే డే ను పురస్కరించుకొని పట్టణంలోని బిఆర్టియు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, వివిధ సంఘాల ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వేములపల్లి : మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా సోమవారం నిర్వహించారు. మే డే సందర్భంగా మండల కార్యదర్శి జిల్లా యాదగిరి అధ్యక్షతన సిపిఐ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి బంట్టు వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పెరపాక లింగయ్య, పెదమం సులేమాన్, ఆనందం, సన్నీ, మహిళానాయకులు ధనమ్మ, కలమ్మ సుశీల తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండలంలోని పలు గ్రామాలలో సోమవారం ఆయా పార్టీల నాయకులు,కార్మిక సంఘాల నాయకులు పార్టీలకతీతంగా ఐకమత్యంతో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మర్రిగూడ మండల కేంద్రంలోని సిపిఐఎం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు, దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ, ఎరుకల నిరంజన్ గౌడ్, నీలకంఠం రాములు, బూడిద సురేష్, కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, మైల సత్తయ్య ఆకుల రఘుమయ్య, గిరి విష్ణు, అబ్బయ్య జంగయ్య, వెంకటయ్య, శీను, మల్లేష్, నరసింహ, యాదయ్య, ముత్యాలు, అమృత, ఊరు పక్క బద్రి, వెంకటేష్, సిఐటియు అనుబంధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : పైలాన్ కాలనీలోని దొడ్డి కొమరయ్య భవననిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బత్తుల గోవిందు జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భవననిర్మాణ కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు గుజ్జుల కొండలు, బండారు వెంకటేశ్వర్లు, కార్యదర్శి రోశయ్య, కోశాధికారి గుజ్జుల వెంకటేశ్వర్లు, ఆనంద్ పాల్, గడ్డమీద రవి, ఎల్ .రాము, సుబ్బారావు, రాములు, మోహన్, వెంకటమ్మ, తదితరులుపాల్గొన్నారు.

రాజుగారు పంచాయతీ కార్యదర్శులపై ఎప్పుడు కనికరిస్తారు..?

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-నార్కట్ పల్లి

నిజాయితీతో నిబద్ధతగా నాలుగు సంవత్సరాలు పనిచేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాజుగారు ఎప్పుడు కనికరించి వారి క్రమబద్ధీకరణ ఫైల్ పై సంతకం పెడతారని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె దీక్ష కు మండల కేంద్రంలో సోమవారం బహుజన సమాజ్ పార్టీ తరపున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా నిర్వహించి నిబద్ధతతో న్యాయమైన కోరికతో వారు సమ్మె చేస్తున్నారన్నారు. 2018 సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం పరీక్షలో అర్హత సాధించి సంపూర్ణంగా మెరుగైన సేవలు అందించిన వారికి మూడు సంవత్సరాలు తర్వాత రెగ్యులర్ చేస్తామని నిబంధనలు ప్రకటించి మరొక సంవత్సరం పొడిగించి నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ క్రమబద్ధీకరించకపోవడం బాధాకరం అన్నారు. సచివాలయం ప్రారంభం సందర్భంగా రెగ్యులర్ చేస్తారేమో అనుకున్నం కానీ చేయలేదు.ఉద్యోగులు వారి పిల్లలు కూడా రోడ్డుపై పడ్డారు. ఆర్టీసీ కార్మికులను అణిచివేసినట్లే అణిచివేయాలని చూస్తే ఊరుకోం... ఇప్పటికైనా బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి దృష్టికి, తీసుకువెళ్లి జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఇన్చార్జి ఆదిమల్ల గోవర్ధన్ జిల్లా ప్రెసిడెంట్ పూదరి సైదులు,జిల్లా మహిళా కన్వీనర్ పోకల ఎలిజబెత్, జిల్లా ఈసీ మెంబెర్ గ్యార మారయ్య,నార్కట్ పల్లి మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కుమార్, ఉప అధ్యక్షులు బేక్కంటి గణేష్, ప్రధాన కార్యదర్శి వంగాల లక్ష్మయ్య,కార్యదర్శి మేడి వాసుదేవ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కెసిఆర్ ఫాంహౌస్



ను , ప్రగతి భవన్ అడగడం లేదు కేవలం వీఓఏలను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలనే అడుగుతున్నామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పూదరి.సైదులు, జిల్లా ఇంచార్జి గోవర్ధన్,మహిళా రాష్ట్ర నాయకురాలు నిర్మల,జిల్లా మహిళ కన్వీనర్ కవిత నియోజకవర్గ ఇంచార్జి శంకరాచారి, నియోజకవర్గ అధ్యక్షులు నాగెంద్ర,ఏర్పుల అర్జున్,పరశురాం, మండల నాయకులు సైదులు వెంకట్,హరీష్,తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వేముల పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి సోమవారం తనిఖీ చేసి వైద్య అధికారులకు పలు సూచనలు చేశారు. ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా విస్తృతమైన సేవలు అందిస్తూ మహిళల ఆరోగ్యం మెరుగు పరిచేందుకు కృషి చేయాలని, ప్రతి మంగళ వారం నిర్వహించే ఆరోగ్య మహిళకేంద్రాలకు వచ్చే ప్రతి మహిళకు తప్పనిసరిగా థైరాయిడ్, అనీమియా, సూక్ష్మ పోషకాలు లోపం పరీక్షలు, క్యాన్సర్ లక్షణాల క్లినికల్ పరిశీలన నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్య మహిళా కేంద్రంకు వచ్చే మహిళల వివరాలను పకడ్బందీగా యాప్ లోనమోదు చేయాలని, రిఫరల్ కేసులు ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య మహిళా కేంద్రాల నిర్వహణ పట్ల విస్తృతంగా ప్రచారం నిర్వహించి అధిక సంఖ్యలో మహిళలు సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

తెలంగాణ భరోసా సభకు వేలాదిగా తరలిరావాలి

నవతెలంగాణ-పెద్దవూర

హైదరాబాద్‌లో మే 7న నిర్వహించే తెలం గాణ భరోసా సభకు వేలాదిగా తరలిరావాలని మండల బీఎస్పీ అధ్యక్షులు కుక్కముడి ముత్యాలు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రం లో పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల ఉపాధ్యక్షుడు ఈసం రమేష్, జనరల్ సేకరేటరి ఆదిమల్ల సత్యనారాయణ, మండల నాయకుడు మేదరి శేఖర్, గ్రామ అధ్యక్షులు ఎలిమినేటి వెంకన్న, తరి రవి పాలుగొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల జడ్పీ ఉన్నత పాఠశాల 1985-86 కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనము నిర్వహించారు. చిన్ననాటి స్నేహితులు తమ పాఠశాల రోజులను గుర్తు చేసుకున్నారు. ఆ నాటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో సాబాదు వెంకట్ రెడ్డి, తీగల డేవిడ్, పక్కీరు శ్రీనివాసరెడ్డి, కొప్పు సత్తయ్య, అప్పం వెంకన్న, అయిటిపాముల గోవర్ధన్, జమాండ్ల నర్సింహా రెడ్డి, జిల్లా రాములు, పుట్ట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.